Bhavani Publication Trust

https://prajatheerpudaily.com

# ప్రజాతీర్పు

The people's Verdict

తెలుగు జాతీయ దినపత్రిక

కావలెను

ప్రజాతీర్పు
The people's Verdict
తెలుగు జాతీయ దినపత్రిక
The Largest Circulated Telugu Fortnightly

సామాజిక, రాజకీయాలపై అవగాహన ఉన్న ఉత్సహావంతులైన యువకులు జర్నలిస్టులుగా ఎదిగే గొప్ప సదావకాశం..

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల గుర్తింపు పొందిన ప్రజాతీర్పు దినపత్రికలో తెలంగాణలోని అన్ని జిల్లాల్లో పని చేయడానికి స్టాఫ్ రిపోర్టర్లు, కంట్రిబ్యూటర్లు, అడ్వర్టయిజ్‌మెంట్ మేనేజర్లు, సర్క్యులేషన్ ఇన్‌చార్జిలు కావలెను

వెంటనే కావలెను
• బ్యూరో ఇన్‌చార్జిలు • స్టాఫ్ రిపోర్టర్లు
ఆర్‌సి ఇన్‌చార్జిలు •మండల రిపోర్టర్లు

అనుభవం ఉన్న వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును
ఆసక్తి ఉన్న వారు మీ పూర్తి బయోడేటా ఈ వాట్సాప్ నంబర్‌కు పంపగలరు
8309979541, 9885353018, 9494659622

సంపుటి : 26 | సంచిక : 245 | హైదరాబాద్ | ఆదివారం 19 జూలై 2026 | పేజీలు : 8 | వెల : రూ. 1/-

Cerculated From : KARIMNGAR, HYDERABAD, WARAGAL, RANGAREDDY, MAHABOOBNAGAR, THIRUPATI, GUNTUR, KURNOOL, ANATAPUR, VISAKAPATNAM, CHENNAI, BANGALOOOR



## స్కైరూట్ విక్రమ్–1 విజయవంతం

శ్రీహరికోట నుంచి రోదసిలోకి దూసుకెళ్లిన రాకెట్

దేశీయ పరిజ్ఞానంతో అంతరిక్షంలోకి వెళ్లిన మొదటి ప్రైవేట్ ఆర్బిటాల్ రాకెట్ ఇదే

భారత అంతరిక్ష రంగంలో సరికొత్త చరిత్ర

ప్రయోగం నవతరానికి స్ఫూర్తి: ప్రధాని మోదీ

సంస్థ వ్యవస్థాపకులు, బృందానికి ఫోన్ చేసి ప్రధాని అభినందనలు

2లో



## టార్గెట్ గులాబీ!

### కాంగ్రెస్ సైలెంట్ ఆపరేషన్.. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌లపై దృష్టి

కాంగ్రెస్‌కు ఇప్పుడు ప్రధాన శత్రువు బీఆర్‌ఎస్. అధికారం కోల్పోయిన రెండేళ్ల తర్వాత గులాబీ పార్టీ మళ్లీ బలం పుంజుకునే ప్రయత్నాలు చేస్తోంది. మరో పక్క వచ్చే ఎన్నికల్లో విజయం తమదేనని సీఎం రేవంత్‌రెడ్డి గట్టి ధీమాతో ఉన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో బీఆర్‌ఎస్ అగ్రనేతలు కేటీఆర్, హరీశ్ తీరుతో కొంత ఇబ్బందికరపరిస్థితులు ఎదురవుతు న్నాయి. దీంతో గులాబీ పార్టీ అగ్రనేతలను కట్టడి చేయగలిగితే మరోసారి అధికారం ఖాయమని కాంగ్రెస్ భావిస్తోంది. అందుకే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావుల సొంత నియోకవర్గాలపై కన్నేసింది.

వారి నియోజకవర్గాల్లో దెబ్బ కొట్టే యత్నం

కేడర్‌ను తమవైపు తిప్పుకునే వ్యూహం

చాపకింద నీరులా పని చేస్తున్న నాయకులు

(ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్)

ఇక్కడ వీరిని కట్టడి చేయగలిగితే వచ్చే ఎన్నికల్లో విజయం నల్లేరుపై నడకేనని సీఎం రేవంత్‌రెడ్డి సహా ఆ పార్టీ నేతలు భావిస్తున్నారు. దీంతో గులాబీ కోటల్లాంటి గజ్వేల్, సిరిసిల్ల, సిద్దిపేట నియోజకవర్గాల్లో అంతర్గత సమస్యల్లో ఆ ముగ్గురు నేతలు బిజీగా ఉండేలా చేయాలనే వ్యూహానికి తెరలేపారు. ఈ మేరకు పక్కా ప్లాన్‌తో గ్రౌండ్ లెవల్ ప్లానింగ్ చేస్తున్నట్లు సమాచారం.

**సైలెంట్ ఆపరేషన్..**

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న గజ్వేల్, మాజీ మంత్రి హరీశ్‌రావు కంచుకోట అయిన సిద్దిపేటలపై కాంగ్రెస్ అధిష్ఠానం ప్రత్యేకంగా దృష్టి సారించింది. ఈ రెండు నియోజకవర్గాల్లో పార్టీ ఇన్‌చార్జిలు

- మిగతా 2వ పేజీలో



## సర్కారు ఆసుపత్రుల్లో రోగుల సంఖ్య పెరుగుతోంది

### మంత్రి దామోదర్ రాజనర్సింహ

హైదరాబాద్: రాష్ట్రంలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో సౌకర్యాలు మెరుగవుతుండడంతో ఇక్కడికి వచ్చే రోగుల సంఖ్య పెరుగుతోందని మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. శనివారం హైదరాబాద్ వెంగళ్‌రావు నగర్‌లోని 'ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్' కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. "ప్రభుత్వ ఆసుపత్రుల పనితీరు మెరుగుపడడంలో సూపరింటెండెంట్ల పాత్ర అత్యంత కీలకం. రోగులు పెట్టుకున్న నమ్మకాన్ని కాపాడుకుంటూ, వారికి మరింత మెరుగైన వైద్య సేవలు అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంతో పాటు, డాక్టర్లు,

- మిగతా 2వ పేజీలో



## కొనసాగిన దాడుల పర్వం

వరుసగా ఏడోరోజూ ఇరాన్‌పై రాత్రి దాడులతో రెచ్చిపోయిన అమెరికా

7 రోజుల్లో ఇరాన్‌లో 50 మంది దుర్మరణం

దక్షిణ ఇరాన్‌లో డీసాలినేషన్ ప్లాంట్‌పై అమెరికా దాడి

ప్రతిగా అమెరికా మిత్రదేశాలపై ఇరాన్ దాడులు

దుబాయ్: ఇరాన్‌తో తాత్కాలిక శాంతి ఒప్పందం నుంచి తప్పుకుంటున్నట్లు ట్రంప్ ప్రకటించిన మరుసటి రోజు నుంచి వరుసగా ఏడోరోజూ ఇరాన్‌పై అమెరికా సేనలు రాత్రిపూట దాడులను శనివారమూ కొనసాగించాయి. దీంతో ఇరాన్‌వ్యాప్తంగా అమెరికా దాడుల్లో గత ఏడు రోజుల్లో చనిపోయిన ఇరానియన్ల సంఖ్య 50కి పెరిగిందని ఆ దేశ ఆరోగ్యమంత్రిత్వశాఖ శనివారం ప్రకటించింది. జూన్ 27 తర్వాత అమెరికా మొదలెట్టిన భీకర దాడుల్లో

- మిగతా 2వ పేజీలో

## ట్రాఫిక్ నియంత్రణకు పెట్రోల్ బైక్‌లు.. సీపీ సజ్జనార్

(ప్రజాతీర్పు ప్రతినిధి, రంగారెడ్డి జిల్లా)

నగరంలో ట్రాఫిక్ రద్దీని తగ్గించడంతో పాటు రోడ్డు భద్రతను మెరుగుపరిచే దిశగా హైదరాబాద్ సిటీ సెక్యూరిటీ కౌన్సిల్ (హెచ్‌సీఎస్‌సీ), హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసుల సంయుక్త ఆధ్వర్యంలో ఒక కీలక ముందడుగు పడింది. శనివారం నగరంలో ట్రాఫిక్ నిర్వహణను మరింత బలోపేతం చేసేందుకు 30 అత్యాధునిక 'ట్రాఫిక్ పెట్రోల్ బైక్‌ల'ను ప్రారంభించారు. ఇదే సమయంలో, పోలీస్ విభాగానికి సహాయక చర్యలు అందిస్తున్న 'ట్రాఫిక్ మార్షల్స్' కార్యక్రమానికి కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్‌ఆర్) కింద ఆర్థిక సహాయం అందించిన 45 కార్పొరేట్ సంస్థల ప్రతినిధులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి హైదరాబాద్ పోలీస్ కమిషనర్, హెచ్‌సీఎస్‌సీ చైర్మన్ శ్రీ వీసీ సజ్జనర్, ఐపీఎస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జాయింట్ పోలీస్ కమిషనర్ (ట్రాఫిక్) డి. జోయల్ డెవిస్, ఐపీఎస్, హెచ్‌సీఎస్‌సీ సెక్రటరీ జనరల్ శ్రీ సి. శేఖర్ రెడ్డి, జాయింట్ సెక్రటరీ వి. రాజశేఖర్ రెడ్డిలతో పాటు పలువురు ఉన్నతాధికారులు, కార్పొరేట్ ప్రముఖులు ఈ వేడుకలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ శ్రీ వీసీ సజ్జనర్, ఐపీఎస్ మాట్లాడుతూ.. నగరంలో ట్రాఫిక్ ఇబ్బందులను త్వరితగతిన తొలగించడానికి, నిబంధనల అమలును పటిష్టం చేయడానికి, అత్యవసర సేవలను అందించడానికి కొత్తగా 30 బైక్‌లను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. సీఎస్‌ఆర్ నిధుల కింద రూ. 1.6 కోట్ల వ్యయంతో వీటిని కొనుగోలు చేసినట్లు వెల్లడించారు.



దీనితో హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో ట్రాఫిక్ మొబైల్ బైక్‌ల సంఖ్య 80కి చేరిందని వివరించారు. ఈ 30 కొత్త పెట్రోల్ బైక్‌లను సమకూర్చడంలో ఎన్‌సీసీ అర్బన్ (13 బైక్‌లు), వెకా (10 బైక్‌లు), రత్నదీప్ రిటైల్ (4 బైక్‌లు), కమల్ వాచ్ కంపెనీ (2 బైక్‌లు), బృహస్పతి/పర్‌స్పెక్టివ్ టెక్నాలజీస్ (1 బైక్), పవన్ వాచ్ కంపెనీలు సంయుక్తంగా మద్దతును అందించాయని పేర్కొన్నారు. సీసీటీవీల ద్వారా ఎప్పటికప్పుడు ట్రాఫిక్ పరిస్థితులను నిశితంగా పరిశీలిస్తూ.. ప్రధాన రహదారులు, ఫ్లైఓవర్లపై వాహనాలు మొరాయించినా లేదా ప్రమాదాలు జరిగినా ఈ మొబైల్ విభాగాలు వెంటనే

- మిగతా 2వ పేజీలో






పొన్నం సంకల్పం..

## ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయం

ప్లాస్టిక్ రహిత హుస్నాబాద్ స్టీల్ బ్యాంక్ ఏడాది

276 మహిళా సంఘాల ద్వారా స్టీల్ బ్యాంక్‌లు

పర్యావరణ పరిరక్షణలో సరికొత్త విప్లవం

ఫంక్షన్ల నుంచి హోటళ్ల వరకు స్టీల్ సామగ్రి

విజయవంతంగా సాగుతున్న స్టీల్ బ్యాంక్ ఉద్యమం

ప్రజల భాగస్వామ్యంతో పచ్చని హుస్నాబాద్

మంత్రి పొన్నం ప్రభాకర్

2లో

పర్యావరణ పరిరక్షణ, ప్రజారోగ్యం, ప్లాస్టిక్ రహిత గ్రామాలు అనే మూడు ప్రధాన లక్ష్యాలతో ప్రారంభించిన "స్టీల్ బ్యాంక్" కార్యక్రమం విజయవంతంగా ఒక సంవత్సరం పూర్తి చేసుకుందని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ప్లాస్టిక్ రహిత హుస్నాబాద్ లక్ష్యంతో ప్రారంభమైన ఈ వినూత్న కార్యక్రమం నేడు ప్రజా ఉద్యమంగా రూపుదిద్దుకోవడం ఆనందదాయకమని మంత్రి పేర్కొన్నారు. స్వర్గీయ పొన్నం సత్తయ్య సేవా స్ఫూర్తిని కొనసాగిస్తూ, ఆయన జ్ఞాపకార్థం శ్రీ పొన్నం సత్తయ్య చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో, స్వంత నిధులతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు మంత్రి తెలిపారు.



## ఎల్ నినోను ఎదుర్కొంటాం

### రైతులు, ప్రజలకు ఇబ్బందులు కలగనీయం

నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్

సూపర్ ఎల్ నినో ప్రభావంతో ఎదురయ్యే ఎటువంటి పరిస్థితులైనా ఎదుర్కొంనేదుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి తెలిపారు. ఎల్ నినో ప్రభావం చూపే అవకాశం ఉందని, దీని వల్ల రైతులు, ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు వెల్లడించారు.




### ఉగ్ర మూకలను స్థావరాల్లోనే

## మట్టుబెడతాం

ఉగ్రవాదంపై 'జీరో టాలరెన్స్'ఆచరణలో చూపాం

'ఆపరేషన్ సింధూర్'తో మన సత్తా రుజువైంది

ఈ ఏడాది రక్షణ ఉత్పత్తుల లక్ష్యం 2 లక్షల కోట్లు

2029 నాటికి 50 వేల కోట్లకు రక్షణ ఎగుమతులు: మంత్రి రాజ్‌నాథ్ సింగ్

న్యూఢిల్లీ: ఉగ్రవాదంపై భారత్ అనుసరి స్తున్న జీరో టాలరెన్స్ విధానం మాటలకే పరిమితం కాలేదని చేతల్లోనూ చూపామని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ చెప్పారు. ఉగ్ర కేంద్రాలపై దాడులతోనే సరిపెట్టకుండా, వారి స్థావరాల్లోకి చొచ్చుకెళ్లి మరీ

- మిగతా 2వ పేజీలో



## ట్రాఫిక్ నియంత్రణకు పెట్రోల్ బైక్‌లు.. సీపీ సజ్జనార్

(మొదటి పేజీ తరువాయి)

రంగంలోకి దిగి క్లియర్ చేస్తాయని చెప్పారు. సైరన్లు అమర్చిన ఈ వాహనాల్లోని సిబ్బంది అక్రమ పార్కింగ్, తోపుడు బండ్లను తొలగించి, అంతర్గత రహదారులలోని ట్రాఫిక్ జామ్‌లను క్రమబద్ధీకరిస్తారని తెలిపారు. ట్రాఫిక్ సిబ్బంది కొరతను అధిగమించడానికి హెచ్‌సీఎస్‌సీ ద్వారా గత ఆరు నెలల్లో 120 మంది ట్రాఫిక్ మార్షల్స్‌ను నియమించినట్లు వివరించారు. ప్రస్తుత స్పాన్సర్లు తమ మద్దతును కొనసాగించాలని, మరికొన్ని కార్పొరేట్ సంస్థలు కూడా ఈ భాగస్వామ్యంలోకి రావాలని పిలుపునిచ్చారు. మహిళలు, యువతుల తక్షణ రక్షణ కోసం రెండు నెలల క్రితం గౌరవ ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభించిన 'స్పందన' వాహనాలను సీపీ ప్రస్తావించారు. పూర్తిగా మహిళా సిబ్బందితో నడిచే ఈ వాహనాలు ప్రస్తుతం 10 అందుబాటులో ఉన్నాయని, భవిష్యత్తులో ప్రతి పోలీస్ స్టేషన్‌కు పర్యావరణహిత ఎలక్ట్రిక్ నాలుగు చక్రాల వాహనాలను విస్తరించాలనే ప్రణాళికలు ఉన్నట్లు తెలిపారు. పబ్లిక్-ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్ (పీపీపీ) నమూనాలో నడుస్తున్న హెచ్‌సీఎస్‌సీ ప్రపంచంలోనే ఒక ప్రత్యేకమైన వ్యవస్థ అని కొనియాడారు. గత మూడేళ్లుగా ప్రజలు, పోలీసులు, పరిపాలనా విభాగాన్ని అనుసంధానించడంలో ఈ కౌన్సిల్ కీలక పాత్ర పోషిస్తోందన్నారు. నగర రక్షణ, ట్రాఫిక్ నిర్వహణ అనేది కేవలం పోలీసుల బాధ్యత మాత్రమే కాదని, పౌరులందరి సమిష్టి బాధ్యత అని పోలీస్ స్పష్టం చేశారు. అనంతరం కార్యక్రమానికి సహకారం అందించిన 45 కార్పొరేట్ సంస్థల ప్రతినిధులను వేదికపై సాంప్రదాయ పద్ధతిలో శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ సీపీ ట్రాఫిక్ శ్జోయల్ డేవిస్, ఐపీఎస్, ట్రాఫిక్ డీసీపీలు రాహుల్ హెగ్డే, ఐపీఎస్, అవినాష్ కుమార్, ఐపీఎస్, కాజల్, ఐపీఎస్, హెచ్సీఎస్సీ సెక్రెటరీ జనరల్ శ్రీ శేఖర్ రెడ్డి, ట్రాఫిక్ ఫోరం కన్వీనర్ రాజశేఖర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## సర్కారు ఆసుపత్రుల్లో రోగుల సంఖ్య పెరుగుతోంది

(మొదటి పేజీ తరువాయి)

ఆరోగ్యశాఖ అధికారులు, సిబ్బంది అందరిపైనా ఉంది. సేవల నాణ్యత విషయంలో సూపరింటెండెంట్లు ఎలాంటి సాకులు చెప్పొద్దు. ఏ అవసరం ఉన్నా జిల్లా ఉన్నతాధికారులు, కలెక్టర్, శాఖాధిపతి మొదలుకొని మంత్రి వరకూ అందరికీ సమాచారం చేరవేయాలి. డాక్టర్లు, నర్సులు, సిబ్బంది సమయపాలన పాటించాలి. ఆసుపత్రుల పనితీరును ఇకపై నిరంతరం సమీక్షిస్తాం. ఇందుకోసం డ్యాష్‌బోర్డు ఏర్పాటు చేస్తున్నాం" అని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్యశాఖ కార్యదర్శి క్రిస్టినా పాల్గొన్నారు.

## ఉగ్ర మూకలను స్థావరాల్లోనే మట్టుబెడతాం

(మొదటి పేజీ తరువాయి)

ముష్కరులను అంతం చేస్తామన్నారు. దేశీయ ఆయుధాలతో చేపట్టిన 'ఆపరేషన్ సింధూర్'ద్వారా ఉగ్ర స్థావరాల్లోకి చొరబడి మరీ మట్టుబెట్టగల సత్తాను ప్రపంచానికి నిరూపించామని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ స్పష్టం చేశారు. రక్షణ రంగంలో గడచిన పన్నెండేళ్లుగా అమలు చేస్తున్న సంస్కరణలు సత్ఫలితాలనిస్తున్నా యని ఆయన ఢిల్లీలో జరిగిన ఓ కార్యక్రమంలో పేర్కొన్నారు. ఉగ్రవాదాన్ని లేశమాత్రమైనా సహించేది లేదని రాజ్‌నాథ్ తేల్చిచెప్పారు. దేశీయంగా అభివద్ధి చేసిన ఆకాశ్‌తీర్, ఆకాశ్, బ్రహ్మోస్ క్షిపణులను ఆపరేషన్ సింధూర్‌లో అత్యంత సమర్థవంతంగా వినియోగించామని, ఆధునిక సాంకేతిక యుద్ధానికి ఇది చక్కటి ఉదాహరణ అని వివరించారు.

**రూ.70 వేల కోట్లతో డిఫెన్స్ కారిడార్లు..**

స్టార్టప్‌లు, ఎంఎస్‌ఎంఈల నుంచి రూ.2,400 కోట్ల విలువైన రక్షణ పరికరాల కొనుగోళ్లకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. సరికొత్త సాంకేతికతల అభివృద్ధికి రూ.1,500 కోట్ల ప్రాజెక్టులను మంజూరు చేసింది. ఇన్నోవేషన్ ఫర్ డిఫెన్స్ ఎక్స్‌లెన్స్ ద్వారా 676 స్టార్టప్‌లతో భాగస్వామ్యం కుదుర్చుకోగా, ఇప్పటివరకు 551 ఒప్పందాలు పూర్తయ్యాయి. యూపీ, తమిళనాడు డిఫెన్స్ కారిడార్లలో ప్రతిపాదించిన రూ.70 వేల కోట్ల పెట్టుబడుల్లో ఇప్పటికే రూ.10 వేల కోట్లు వాస్తవరూపం దాల్చా యని మంత్రి వివరించారు.

**2029 నాటికి రూ.50 వేల కోట్ల ఎగుమతులు..**

2013-14 కాలంలో భారత్ రక్షణ ఎగుమతులు కేవలం రూ.686 కోట్లు మాత్రమే కాగా, 2025--26 నాటికి రూ.38 వేల కోట్లకు పెరిగాయని మంత్రి రాజ్‌నాథ్ చెప్పారు. 2029 కల్లా రక్షణ ఎగుమతులను రూ.50 వేల కోట్లకు చేర్చనున్నట్లు చెప్పారు. అదేవిధంగా, ఈ ఏడాది రక్షణ ఉత్పత్తుల విలువను రూ.2 లక్షల కోట్లకు, 2029 నాటికి రూ.3 లక్షల కోట్లకు పెంచాలనేది ప్రభుత్వ లక్ష్యమని రాజ్‌నాథ్ వెల్లడించారు. మన ఉత్పత్తులు సుమారుగా 100 దేశాలకు ఎగుమతి అవుతున్నాయని వివరించారు. మన వ్యూహాత్మక అడుగులు ఇప్పుడు హిందూ మహాసముద్ర ప్రాంతానికే పరిమితం కాలేదని, ఇండో--పసిఫిక్‌కు కూడా విస్తరించాయని ఆయన వివరించారు. రక్షణ దౌత్యంలో భాగంగా ఇండోనేసియాతో బ్రహ్మోస్ ఒప్పందం, ఆస్ట్రేలియా నుంచి యురేనియం సరఫరా, న్యూజిలాండ్‌తో వాణిజ్యం రెట్టింపు కావడం తదితర పరిణామాలతో ఇండో--పసిఫిక్ ప్రాంతంలో భారత్ వ్యూహాత్మక సంబంధాలు ఉన్నత స్థాయికి చేరాయన్నారు. 2047 నాటికి భారత్‌ను స్వయం సమద్ధి సాధించిన అత్యుత్తమ రక్షణ శక్తిగా నిలపడమే లక్ష్యమని ఆయన వివరించారు.

## టార్గెట్ గులాబీ!

(మొదటి పేజీ తరువాయి)

కరడుగట్టిన బీఆర్ఎస్ కార్యకర్తలను టార్గెట్ చేస్తున్నారు. గజ్వేల్ లాంటి ప్రాంతాల్లో క్యాంప్ ఆఫీసుల చుట్టూ జరుగుతున్న రాజకీయ ఘర్షణలు, నిరసనలు కనిపిస్తున్నా.. లోపల మాత్రం సింపుల్‌గా పని చేసుకువెళ్తున్నారు. అధికారంలో ఉండటంతో బీఆర్ఎస్ కార్యకర్తలు చేపడుతున్న పనులకు బ్రేక్ వేయడం.. సహకరించడం ద్వారా వారిని తమవైపు తిప్పుకోవడం.. బీఆర్ఎస్ అధిష్టానానికి, స్థానిక లీడర్లకు మధ్య దూరం పెంచడం లక్ష్యంగా పని చేస్తున్నారు. మీరు పార్టీలోనే ఉన్నా మీకు వచ్చే లాభం లేదు, అధికార పార్టీలోకి వస్తేనే గ్రామాల అభివృద్ధి సాధ్యం అనే ప్రచారాన్ని బలంగా ప్రజల్లోకి, క్యాడర్‌లోకి తీసుకెళ్తున్నారు. దీనివల్ల నియోజకవర్గ కేంద్రాల్లో బీఆర్ఎస్ బలంగా కనిపిస్తున్నా, లోపలి గ్రామాల్లో మాత్రం గులాబీ కోటల పునాదులు నెమ్మదిగా బలహీనపడుతున్నాయి. కాంగ్రెస్ వ్యూహాన్ని గులాబీ నేతలు పసిగట్టి పార్టీ కేడర్ చేజారకుండా చర్యలు ప్రారంభించినట్లు తెలుస్తోంది. సిద్దిపేట, గజ్వేల్ పరిసర ప్రాంతాల్లో హరీష్ రావు లాంటి నేతలు అలకపాన్పు ఎక్కిన కార్యకర్తలను బుజ్జగించేందుకు, తిరిగి పార్టీలోకి వలసలను ప్రోత్సహించేందుకు గట్టిగానే ప్రయత్నిస్తున్నారు.

# స్కైరూట్ విక్రమ్–1 విజయవంతం

## శ్రీహరికోట నుంచి రోదసిలోకి దూసుకెళ్లిన రాకెట్

- దేశీయ పరిజ్ఞానంతో అంతరిక్షంలోకి వెళ్లిన ప్రైవేట్ ఆర్బిటాల్ రాకెట్ ఇదే
- భారత అంతరిక్ష రంగంలో కొత్త చరిత్ర
- ప్రయోగం నవతరానికి స్ఫూర్తి: ప్రధాని
- సంస్థ వ్యవస్థాపకులు, బృందానికి ఫోన్ చేసి ప్రధాని అభినందనలు



శ్రీహరికోట/ రంగారెడ్డి, జూలై18: భారతదేశ అంతరిక్ష రంగ ప్రస్థానం లో సరికొత్త అధ్యాయం మొదలైంది. హైదరాబాద్‌కు చెందిన 'స్కైరూట్' ఎరోస్పేస్ అనే ప్రైవేటు సంస్థ రూపొందించిన 'విక్రమ్ -1' ఆర్బిటాల్ రాకెట్ శనివారం ఏపీలోని శ్రీహరికోట సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ (షార్) నుం చి రాకెట్ రోదసిలోకి దూసుకెళ్లింది. దీంతో సంస్థ చేపట్టిన 'మిషన్ ఆగమన్' విజయవంతంగా పూర్తయినట్లయింది. ప్రయోగానికి ముందు అంతరాయాలు తలెత్తినా కాస్త ఆలస్యంగా ప్రయోగం మొదలై నాలుగు దశలను విజయవంతంగా దాటి నిర్ణీత కక్ష్యలోకి చేరింది. ఈ విజయంతో ప్రైవేట్ ఆర్బిటాల్ రాకెట్ లాంచ్ సామర్థ్యం కలిగిన 'ఎలైట్' దేశాల సరసన భారత్ చేరింది. ప్రైవేట్ భాగస్వామ్యంతో ఇలాంటి ప్రయోగం చేసి సక్సెస్ అయిన ప్రపంచంలోనే మూడో దేశంగా భారత్ రికార్డు సృష్టించింది. ఏడంతస్థుల ఎత్తు ఉన్న ఈ విక్రమ్ రాకెట్ పూర్తిగా కార్బన్ కాంపోజిట్‌తో నిర్మితమైంది. దీని బరువు సుమారు 350 కిలోలు. శాస్త్రవేత్తలు రాకెట్‌ను అత్యాధునిక త్రీడీ ప్రింటింగ్ సాంకేతికతతో రూపొందించారు. రాకెట్‌లో గ్రాహా స్పేస్, కాస్మోసర్వ్,డీక్యూబ్ సంస్థలకు చెందిన సాంకేతిక పేలోడ్లు సైతం ఉన్నాయి. వీటితో పాటు ప్రధాని మోదీ స్వహస్తాలతో రాసిన 'వందేమాతరం' పోస్ట్‌కార్డ్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. వీటితో పాటు స్కైరూట్ ఉద్యోగులు, సిబ్బంది, ఇన్వెస్టర్లు, శాస్త్రవేత్తల దస్తూరితో రాసిన మరికొన్ని కార్డులను కూడా రాకెట్ మోసుకెళ్లింది. అలాగే, ఇస్రో ప్రస్తుత, మాజీ చైర్మన్లు, భారత వ్యోమగాముల సందేశాలు, వజ్రాలతో చేసిన తామర పువ్వు, బంగారు రాకెట్ నమూనా, సర్ సీవీ రామన్, ఏపీజే అబ్దుల్ కలాం, విక్రమ్ సారాభాయ్ చిత్రాలూ ఉన్నాయి. దేశీయ పరిజ్ఞానంతో మొదటి ప్రైవేట్ ఆర్బిటాల్ రాకెట్ ఇదే

**2018లో సంస్థ ప్రారంభం**

ఇస్రో మాజీ శాస్త్రవేత్తలు పవన్‌కుమార్ చందన, నాగభరత్ డాకా 2018లో ఈ ఏరోస్పేస్ సంస్థను స్థాపించారు. చిన్న ఉపగ్రహాల మార్కెట్‌కు తక్కువ ఖర్చుతో అంతరిక్ష సేవలను అందించాలనే లక్ష్యంతోనే సంస్థ ప్రారంభమైంది. గతంలో 2022లో ఈ సంస్థ ప్రయోగించిన 'విక్రమ్--ఎస్', తాజాగా విక్రమ్- -1 విజయంతో వాణిజ్య అంతరిక్ష మార్కెట్‌లో దేశీయ ప్రైవేట్ పరిశ్రమల సత్తాను సంస్థ ప్రపంచానికి చాటిచెప్పింది. 'మిషన్ ఆగమన్' పేరిట చేపట్టిన ఈ ప్రయోగం లక్షలాది మంది కలలకు ప్రతిరూపమని సంస్థ అభివర్ణించింది. రాకెట్‌కు సంబంధించిన అత్యంత క్లిష్టమైన ఏవియానిక్స్ సిస్టమ్స్‌ను సైతం హైదరాబాద్ ల్యాబ్‌లో తయారు కావడం విశేషం. అలాగే, రాకెట్ అసెంబ్లింగ్‌తోపాటు కీలక పరీక్షలన్నీ హైదరాబాద్ ఐటీ కారిడార్‌లోనే జరగడం గమనార్హం.

**ఫోన్‌లో ప్రధాని మోదీ అభినందలు**

చారిత్రాత్మక విజయం సాధించిన స్కైరూట్ సీఈవో పవన్‌కుమార్ చందన, సహా వ్యవస్థాపకుడు నాగభరత్ డాకాతోపాటు శాస్త్రవేత్తల బృందానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కాల్ చేసి అభినందించారు. బృందంలో 25 నుంచి 30 సంవత్సరాల లోపు యువతీయువకులే ఉండటం సంతోషాన్నిచ్చిందన్నా రు.

ఈ విజయం నవతరం ఆవిష్కర్తలు, శాస్త్రవేత్తలకు స్ఫూర్తిదాయకమని కొని యాడారు. ప్రయోగ సమయంలో తాను కూడా బృందంతో కలిసి అక్కడే ఉండాలని భావించానని, కానీ, 'షార్'కు వెళ్లడం కుదరలేదని తెలిపారు. అంతరిక్ష రంగ ప్రయోగాల్లో ప్రైవేట్ సంస్థలకు భాగస్వామ్యం కల్పించాలనే లక్ష్యం ఈ ప్రయోగంతో నెరవేరిందని వెల్లడించారు.

# ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయం

- ప్లాస్టిక్ రహిత హుస్నాబాద్ స్టీల్ బ్యాంక్ ఏడాది
- 276 మహిళా సంఘాల ద్వారా స్టీల్ బ్యాంక్‌లు
- పర్యావరణ పరిరక్షణలో సరికొత్త విప్లవం
- ఫంక్షన్ల నుంచి హొటళ్ల వరకు స్టీల్ సామగ్రి
- విజయవంతంగా సాగుతున్న స్టీల్ బ్యాంక్ ఉద్యమం
- ప్రజల భాగస్వామ్యంతో పచ్చని హుస్నాబాద్
- మంత్రి పొన్నం ప్రభాకర్

(ప్రజాతీర్పు ప్రతినిధి, రంగారెడ్డి జిల్లా)

గౌరవనీయులైన తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా గత సంవత్సరం జూలై 17 ప్రారంభమైన ఈ కార్యక్రమం నేడు గ్రామాల్లో పర్యావరణ చైతన్యానికి ప్రతీకగా నిలిచిందన్నారు. ప్లాస్టిక్ వినియోగాన్ని కేవలం నిషేధించడం కాకుండా, దానికి శాశ్వత ప్రత్యామ్నాయాన్ని అందించాలనే ఆలోచనతో గ్రామ మహిళా సంఘాల ద్వారా స్టీల్ బ్యాంకులను ఏర్పాటు చేశామని మంత్రి వివరించారు. హుస్నాబాద్ నియోజకవర్గంలోని అన్ని మండలాల్లోని 276 గ్రామ మహిళా సమైక్య సంఘాలకు మొత్తం 276 స్టీల్ బ్యాంక్ సెట్లను పూర్తిగా ఉచితంగా అందించామని తెలిపారు. ఒక్కో సెట్‌లో 13 రకాల స్టీల్ పాత్రలు ఉండేలా, 300, 400, 500 పాత్రల సామర్థ్యంతో గ్రామాల అవసరాలకు అనుగుణంగా పంపిణీ చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమం ద్వారా 7,376 స్వయం సహాయక సంఘాలకు చెందిన 80,633 మంది మహిళా సభ్యులు ప్రత్యక్షంగా లబ్ధి పొందుతున్నారని తెలిపారు. ఈ మహత్తర కార్యక్రమం కోసం రూ.2.54 కోట్లకు పైగా స్వంత నిధులను వెచ్చించడం సేవా దృక్పథానికి నిదర్శనమన్నారు. గ్రామాల్లో జరిగే వివాహాలు, శుభకార్యాలు, అన్నదానాలు, గ్రామసభలు వంటి కార్యక్రమాల్లో ప్లాస్టిక్ పాత్రలకు బదులుగా స్టీల్ పాత్రల వినియోగం విస్తృతంగా పెరిగిందని మంత్రి తెలిపారు. దీంతో ప్లాస్టిక్ వ్యర్థాలు గణనీయంగా తగ్గి గ్రామాలు మరింత పరిశుభ్రంగా మారాయని పేర్కొన్నారు. గ్రామాలతో పాటు వాణిజ్య సంస్థల్లో కూడా ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు తెలిపారు. నియోజకవర్గంలోని 319 హోటళ్లకు 33,900 స్టీల్ గ్లాసులను పూర్తిగా ఉచితంగా పంపిణీ చేసి, ఒక్కసారి ఉపయోగించే ప్లాస్టిక్ గ్లాసులకు శాశ్వత ప్రత్యామ్నాయం కల్పించినట్లు వివరించారు. మహిళా సంఘాలు స్టీల్ బ్యాంకులను సమర్థవంతంగా నిర్వహిస్తూ పర్యావరణ పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్నాయని మంత్రి ప్రశంసించారు. ప్రజల్లో బాధ్యత పెరగడంతో పాటు ప్లాస్టిక్ వినియోగం తగ్గి, పరిశుభ్రమైన జీవన విధానం అలవాటవుతోందన్నారు. ప్లాస్టిక్ నిర్మూలనతో పాటు నియోజకవర్గంలో విస్తృతంగా మొక్కలు నాటడం, చెరువుల అభివృద్ధి, ప్రజా ప్రదేశాల సుందరీకరణ కార్యక్రమాలను చేపట్టామని మంత్రి తెలిపారు. యెల్లమ్మ చెరువు, పల్లె చెరువు, కొత్త చెరువు పరిసరాల అభివృద్ధి, త్రిశూలం జంక్షన్, గాంధీ విగ్రహం పరిసరాల సుందరీకరణ, "× రాశీజవ ఎబంఅఖుఘ్మఉస" ప్రదేశం, యోగా లోగోలతో కూడిన డివైడర్లు, ఎల్కతుర్తి చౌరస్తా వంటి ప్రాంతాలు పరిశుభ్రత, పచ్చదనానికి నిదర్శనంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. అభివృద్ధి అంటే కేవలం రోడ్లు, భవనాలు నిర్మించడం మాత్రమే కాదని, సమాజంలో శాశ్వత మార్పు తీసుకువచ్చే ఆలోచనలే నిజమైన అభివృద్ధి అని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ప్రజల భాగస్వామ్యంతో ప్లాస్టిక్ రహిత హుస్నాబాద్ లక్ష్యాన్ని మరింత ముందుకు తీసుకెళ్తూ, భావితరాలకు పరిశుభ్రమైన, పచ్చని, ఆరోగ్యకరమైన నియోజకవర్గాన్ని అందించేందుకు కృషి కొనసాగిస్తామని స్పష్టం చేశారు. "ప్లాస్టిక్ రహిత గ్రామాల నుంచి - ప్లాస్టిక్ రహిత హోటళ్ల వరకు, అక్కడి నుంచి ప్లాస్టిక్ రహిత తెలంగాణ వైపు కొనసాగే ప్రజా ఉద్యమమే స్టీల్ బ్యాంక్ కార్యక్రమం" అని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో, శ్రీ పొన్నం సత్తయ్య చారిటబుల్ ట్రస్టు ద్వారా ప్రారంభించిన స్టీల్ బ్యాంక్ కార్యక్రమం గ్రామాల్లో గొప్ప మార్పును తీసుకొచ్చిందని మహిళా సంఘాల ప్రతినిధులు తెలిపారు.గ్రామాల్లో జరిగే పెళ్లిళ్లు, శుభకార్యాలు, అన్నదానాలు, గ్రామ సభలు వంటి కార్యక్రమాల్లో ఒకప్పుడు పెద్దఎత్తున ప్లాస్టిక్ పాత్రలు వినియోగించేవారని, ప్రస్తుతం స్టీల్ బ్యాంక్ ద్వారా అందుబాటులో ఉన్న స్టీల్ పాత్రలనే ఎక్కువగా ఉపయోగిస్తున్నామని తెలిపారు. దీంతో ప్లాస్టిక్ వ్యర్థాలు గణనీయంగా తగ్గి గ్రామాలు పరిశుభ్రంగా మారాయని చెప్పారు. ప్లాస్టిక్ రహిత గ్రామాల అభివృద్ధి పై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించామని పేర్కొన్నారు.స్టీల్ బ్యాంక్ నిర్వహణ బాధ్యతలను మహిళా సంఘాలకు అప్పగించడం తమపై ఉంచిన నమ్మకానికి నిదర్శనమని పేర్కొన్నారు. గ్రామ ప్రజలకు అవసరమైనప్పుడు పాత్రలను అందిస్తూ, వాటిని భద్రపరుస్తూ ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్నామని మహిళా సంఘాల నాయకులు తెలిపారు.

# కొనసాగిన దాడుల పర్వం

ఇప్పటిదాకా 500 మందికిపైగా గాయపడ్డారు. శనివారం సైతం ఇరాన్‌లోని మౌలిక వసతులు, సైనిక లక్ష్యాలపై అమెరికా పదులకొద్దీ ఆత్మాహుతి డ్రోన్లు, క్షిపణులతో విరుచుకుపడి భారీ స్థాయిలో విధ్వంసం సృష్టించింది. నిఘా ప్రాంతాలు, సాయుధ ఉపకరణాలు, రహదారులు, వంతెనలు, భూగర్భ ఆయుధాగారాలు, నావికాదళ సామర్థ్యాలను నాశనంచేశామని శనివారం ఉదయం అమెరికా సెంట్రల్ కమాండ్ ప్రకటించింది. అమెరికా దాడిలో దక్షిణ ఇరాన్‌లోని డీసాలినేషన్ ప్లాంట్ ధ్వంసమైంది.దీంతో ఈ ప్లాంట్ నుంచి 20 గ్రామాలకు తాగునీటి సరఫరా పూర్తిగా నిలిచిపోయింది. దీంతో జనం అల్లాడిపోయారని హార్మూజన్ ప్రావిన్స్ డెప్యూటీ గవర్నర్ ఇస్లాయిల్ దెహస్తానీ ఆగ్రహం వ్యక్తంచేశారు.

**ప్రతిదాడులు ఆరంభించిన ఇరాన్..**

దాడులకు ఇరాన్ దీటుగా బదులిచ్చింది. అమెరికా పేట్రేగిపోతున్నా మౌనం దాల్చిన దాని మిత్రదేశాలపై ఇరాన్ క్షిపణులకు పనిజెప్పింది. దీంతో కువైట్‌లోని నీటి శుద్ధీకరణ(డీసాలిలేషన్)ప్లాంట్, విద్యుత్‌ఉత్పత్తి కేంద్రాలు పేలుళ్లతో మార్మోగిపోయాయి. చమురుశుద్ధి కర్మాగారంపై దాడిలో పలువురు కువైట్ సిబ్బంది గాయాలపాలయ్యారు. దాడులతో పల విద్యుత్ ఉత్పత్తి కర్మాగారాల్లో ఉత్పత్తిని వెంటనే నిలిపేశారు. కువైట్‌లోని డీసాలినేషన్ ప్లాంట్‌లపై ఇరాన్ దాడిచేయడం వరుసగా ఇది రెండోరోజు. కువైట్ తన తాగునీటి అవసరాల కోసం 90 శాతం డీసాలినేషన్ ప్లాంట్‌ల మీదనే ఆధారపడుతోంది. ఇరాన్ దాడుల కారణంగా మంటల్లో చిక్కుకున్న ప్రాంతాల్లో సహాయక కార్యక్రమాల్లో పాల్గొన్న పలువురు అగ్నిమాపక సిబ్బంది,కారి?మకులు గాయపడ్డారని కువైట్ ఫైర్ ఫోర్స్ తెలిపింది. క్షిపణులు పడుతుండటంతో ముందు జాగ్రత్తగా విమానాశ్రయాల నుంచి రాకపోకలను కువైట్ నిలిపేసింది. ఇరాక్‌లోని ఇర్బిల్ నగరంపైనా ఇరాన్ డ్రోన్లను ప్రయోగించింది. ఇరాన్ మిస్సైళ్లను విజయవంతంగా అడ్డుకున్నామని జోర్డాన్ ప్రకటించింది. బహ్రెయిన్‌లో ముందుజాగ్రత్తగా సైరన్లు మోగించి ప్రజలను ప్రభుత్వం అప్రమత్తంచేసింది. సౌదీ అరేబియా సైతం రెండు ప్రాంతాల్లో హెచ్చరికలగా సైరన్లు మోగించి తర్వాత నిలిపేసింది. అమెరికా సేనలకు ఆశ్రయం కల్పించే ప్రతి పశ్చిమాసియా దేశంపై దాడులు కొనసాగుతాయని ఇరాన్ రెవల్యూషనరీ గార్డ్స్ కోర్(ఐఆర్‌జీసీ) శనివారం పునరుద్ఘాటించింది.

**మర్చిపోలేని గుణపాఠం చెప్తాం: మొజ్తబా అమెరికాకు ఖమేనీ హెచ్చరిక**

దుబాయ్: తమ దేశంపై ఇంకా దాడులు కొనసాగిస్తే మర్చిపోలేని గుణపాఠం చెప్తామని అమెరికాను ఇరాన్ సుప్రీంలీడర్ మొజ్తబా ఖమేనీ ఘాటుగా హెచ్చరించారు. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. దీన్ని ప్రభుత్వ టీవీ ఛానల్లో చదివి వినిపించారు. తన తండ్రి అయతొల్లా అలీ ఖమేనీ మరణం తర్వాత నూతన సుప్రీంలీడర్‌గా నియమితుడైన మొజ్తబా ఖమేనీ ఇప్పటిదాకా బహిరంగంగా ప్రజలకు కనిపించలేదు. మధ్యంతర ఒప్పందంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన సంతకం విలువలేనిది, చెల్లనిది అని మొజ్తబా తేల్చిచెప్పారు.

**జోర్డాన్‌పై దాడిలో ఇద్దరు అమెరికా సైనికుల మృతి**

దుబాయ్: జోర్డాన్‌లోని తమ స్థావరాలపై ఇరాన్ శనివారం జరిపిన దాడిలో ఇద్దరు సైనికులు చనిపోయారని, ఒకరి జాడ గల్లంతైందని అమెరికా సైన్యం ప్రకటించింది. గత కొంతకాలంగా జరుగుతున్న ఇరాన్ యుద్ధంలో అమెరికా సైనికులు చనిపోవడం ఇదే తొలిసారి. ఇరాన్ నుంచి దూసుకొచ్చిన బాలిస్టిక్ క్షిపణులు, డ్రోన్లను నిలువరించేందుకు అమెరికా, జోర్డాన్ సైనిక సిబ్బంది ప్రయత్నిస్తుండగా తమ సైనికులు ప్రాణాలు కోల్పోయారని అమెరికా శనివారం పేర్కొంది. ఇరాన్ దాడుల్లో నలుగురు సైనికులు సైతం గాయపడ్డారు. వాళ్లకు సమీప ఆస్పత్రుల్లో ప్రథమ చికిత్స చేసి డిశ్చార్జ్‌చేశారు.

# ఎల్ నినోను ఎదుర్కొంటాం

హైదరాబాద్, జూలై 18 (ప్రజాతీర్పు)

శనివారం హైదరాబాద్‌లోని అవాసా హోటల్‌లో 'సింపోజి యం' సంస్థ ఆధ్వర్యంలో వాతావరణ మార్పులు అంశంపై నిర్వహించిన సదస్సుకు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ముఖ్య అతిథి గా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎల్ నినో వల్ల తెలంగాణలో వాతావరణ మార్పుల ప్రభావం ఇప్పటికే స్పష్టంగా కనిపిస్తుంన్నారు. గతంలో నమోదైన వర్షపా తం నమూనాల ఆధారంగా ఇకపై జలవనరుల ప్రణాళికలు రూపొందించడం సాధ్యం కాదని, మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా నీటి నిర్వహణలో కొత్త వ్యూహాలను అవలంబి ంచాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుత వర్షాకాల ంలో వర్షాభావ పరిస్థితులు స్పష్టంగా కనిపిస్తున్నాయని, రిజర్వా యర్లలో నీటి నిల్వలు ఆశించిన స్థాయిలో లేవని పేర్కొన్నారు. వర్షాభావ పరిస్థితులు ఎదురైనా ప్రజలకు, రైతులకు ఇబ్బందులు కలగ కుండా ముందస్తు చర్యలు చేపడుతున్నామని చెప్పారు. ముం దస్తు నీటి నిర్వహణపై దృష్టి వర్షాభావం తీవ్రరూపం దాల్చిన తర్వాత స్పందించడం కాకుండా, ముందుగానే పరిస్థితు లను అంచనా వేసి చర్యలు తీసుకునే విధానాన్ని ప్రభుత్వం అనుసరిస్తోందని మంత్రి తెలిపారు. రిజర్వాయర్ల నిర్వహణలో రియల్ టైమ్ డేటా వినియోగం, శాస్త్రీయ నిర్ణయాలు, శాఖల మధ్య సమన్వయంతో ముందస్తు ప్రణాళికలను అమలు చేస్తున్నా మని వెల్లడించారు. వాతావరణ మార్పుల వల్ల ఏర్పడుతున్న అని శ్చిత పరిస్థితుల నుంచి రైతులను గట్టెక్కించడమే ప్రభుత్వాల అస లైన పరీక్ష అని మంత్రి ఉత్తమ్ పేర్కొన్నారు. తెలంగాణ ఆర్థిక వ్యవస్థకు నీరే పునాది నీటిని కేవలం పంపిణీ చేసే వనరుగా కాకుండా, ఆహార భద్రత, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ, రాష్ట్ర అభివ ృద్ధికి పునాదిగా చూడాలన్నారు. హైదరాబాద్‌కు దీర్ఘకాలిక తాగ ునీటి భద్రత హైదరాబాద్ నగరానికి గోదావరి, కృష్ణా నదుల ను ంచి తాగునీటిని అందించే దీర్ఘకాలిక ప్రణాళికలను గత ప్రభ ుత్వాలు అమలు చేయగా, ప్రస్తుత ప్రభుత్వం వాటిని మరింత బలోపేతం చేస్తోందన్నారు. అయితే భూగర్భ జలమట్టాలు గణ నీయంగా పడిపోవడం ఆందోళనకరమని పేర్కొన్నారు. వర్షపు నీటిని భూగర్భంలోకి చేరేలా భారీ స్థాయిలో రెయిన్ వాటర్ హార్వెస్టింగ్‌ను ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని మంత్రి తెలిపారు.

# బిజెపి,బిఆర్ఎస్ ప్రభుత్వాలు తెలంగాణకు చేసింది శూన్యం

- అయోధ్య మందిరంలో 250 కోట్ల స్కాంపై ప్రధాని మౌనం ఎందుకు
- పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ

**( ఎలుక భగవాన్ యాదవ్, ప్రజాతీర్పు), జులై 18 :**

గత పదేళ్లు తెలంగాణలో అధికారంలో ఉండి బిఆర్ఎస్, కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వాల వల్ల తెలంగాణకు జరిగిన అభివృద్ధి శూన్యమని పెద్దపెల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ ఆరోపించారు. శనివారం జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో వంశీకృష్ణ మాట్లాడుతూ దేవుడి పేరు చెప్పి రాజకీయాలు చేయడం బిజెపికి వెన్నతో పెట్టిన విద్యనని, హిందువుల కోసం బిజెపి ప్రభుత్వం ఏం చేసిందో చెప్పాలని ప్రశ్నించారు. అయోధ్యలో 250 కోట్ల స్కాం ఆరోపణలపై ప్రధాని నరేంద్ర మోడీ ఎందుకు మౌనం వహిస్తున్నారో యావత్ భారత దేశ ప్రజలకు సమాధానం ఇవ్వాలని డిమాండ్ చేశారు. దేవుడి నిధులు కాజేసిన వారు ఎంతటి వారైనా చట్టపరంగా చర్యలు తీసుకోవాలన్నారు. నీట్ పరీక్షల నిర్వహణలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, విద్యార్థుల జీవితాలతో బిజెపి చెలగాటమాడుతుందని విమర్శించారు. దేశ ప్రధాని మోడీ విద్యార్థుల సమస్యల పట్ల బాధ్యతాయుతంగా స్పందించి పేపర్ లీకేజీలను అరికట్టి విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేయాలని కోరారు. రాష్ట్ర రహదారి 63 ను ధర్మపురి - లక్సెట్టిపేట- మంచిర్యాల నుండి చెన్నూర్ వరకు అనుసంధానించే రహదారి అభివృద్ధి కోసం పలుమార్లు కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరి కి వినతి పత్రాలు అందజేస్తే, ఫలితంగా కేంద్ర ప్రభుత్వం రూ. 2 వేల కోట్లు మంజూరు చేసిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు మెరుగు మురళి గౌడ్, గుండాటి సందీప్ రెడ్డి, గంధ్ర ప్రతాప్ రావు, బందెల ఉదయ్ గౌడ్, ఏఎంసీ డైరెక్టర్ జూపాక ప్రవీణ్, నక్క సురేష్, గుమ్ముల అజయ్ తదితరులు పాల్గొన్నారు.






## సోనమ్ వాంగ్‌చుక్ నిరాహార దీక్షకు టీఆర్పీ మద్దతు

- కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి: శ్రీనివాస్ రాంటెంకి

**(దండే భూమన్న ప్రజా తీర్పు మంచిర్యాల జిల్లా ప్రతినిధి బెల్లంపల్లి) జూలై 18:**

ప్రజా సమస్యలపై పోరాడుతున్న సామాజిక ఉద్యమకారుడు సోనమ్ వాంగ్‌చుక్ చేపట్టిన నిరాహార దీక్షకు తెలంగాణ రాజ్యాధికార పార్టీ (టీఆర్పీ) పూర్తి మద్దతు ప్రకటిస్తున్నట్లు టీఆర్పీ మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రాంటెంకి తెలిపారు. ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఆదేశాల మేరకు ఈ మద్దతు ప్రకటించినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తును ప్రభావితం చేసిన నీట్ (యీజుజు) ప్రశ్నాపత్రం లీకేజీ ఘటన విద్యా వ్యవస్థపై ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీసిందని అన్నారు. ఈ నేపథ్యంలో జూలై 20న కాక్రోచ్ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న "చలో పార్లమెంట్ -- జంతర్ మంతర్" కార్యక్రమానికి టీఆర్పీ మంచిర్యాల జిల్లా సంఘీభావం ప్రకటిస్తున్నట్లు తెలిపారు. నీట్ పేపర్ లీకేజీ ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే ఈ ఘటనపై సమగ్ర, పారదర్శక విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. నీట్ పేపర్ లీకేజీ కారణంగా ఆత్మహత్యలకు పాల్పడిన విద్యార్థుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.1 కోటి ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడే నిర్లక్ష్యాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని స్పష్టం చేశారు. విద్యార్థుల హక్కుల పరిరక్షణ, పారదర్శక విద్యా వ్యవస్థ ఏర్పాటుకు తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఎల్లప్పుడూ ప్రజల పక్షాన పోరాడుతుందని శ్రీనివాస్ రాంటెంకి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీఆర్పీ సోషల్ మీడియా మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు సాయి కుమార్, తాండూర్ మండల అధ్యక్షుడు అనిల్ వాసాల, నెన్నెల మండల అధ్యక్షుడు మహేష్, నాయకులు శంకర్, అంజన్న పాల్గొన్నారు.



## నామినేటెడ్ పదవులలో బీసీలకు 50% అవకాశాలు కల్పించాలి

**(దండే భూమన్న ప్రజా తీర్పు మంచిర్యాల జిల్లా ప్రతినిధి) జూలై 18**

రాష్ట్ర ప్రభుత్వం త్వరలో నియమించే నామినేట్ పదవులలో బీసీలకు 50 శాతం అవకాశాలు కల్పించాలని జాతీయ బీసీ హక్కుల పోరాట సమితిగా డిమాండ్ చేస్తున్నాం. గతంలో నియమించిన పదవులలో అన్యాయం జరిగింది ఇటీవల ఖాళీ అయిన 50 నామినేటెడ్ పదవులలో బీసీలకు 30 కేటాయించాలని కోరుతున్నాం. బీసీ సంఘాలుగా నామినేటెడ్ పదవులలో బేసిలకు 50% రిజర్వేషన్లు కల్పిస్తూ చట్టం చేయాలని డిమాండ్ చేస్తున్నప్పటికీ మా న్యాయమైన డిమాండ్లు పరిష్కరించకపోవడం బాధాకరం. రాష్ట్ర జనాభా 56% బీసీలు జనాభా ఉన్నప్పటికీ నామినేటెడ్ పదవులలో అరకొర పదవులు కల్పిస్తూ చేతులు దులుపుకుంటున్న ప్రభుత్వం ఇప్పుడు నియమించే నామినేటెడ్ పదవులలో న్యాయం చేయకుంటే ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరిస్తున్నాం ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గుమ్ముల శ్రీనివాస్ తెలంగాణ బేసి కులాల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు మచర్ల సదానందం, శాఖ పురం భీమేసేన్, చంద్రగిరి చంద్రమౌళి, అంకం సతీష్, గోనె రాజు, భీమేష్ తదితరులు నాయకులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ హాస్పిటల్ లో పూర్తి స్థాయి వైద్యు లను నియమించాలి

**(పగడాల రామారావు ప్రజాతీర్పు గార్ల మండల ప్రతినిధి )జూలై 18**

గార్ల. స్థానికమండల కేంద్రంలో అన్ని వసతులతో నిర్మాణం చేసిన 30 పడకల సి హెచ్ సి హాస్పిటల్ లో పూర్తిస్థాయిలో వైద్యులను, సిబ్బందిని నియమించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందునూరి.శ్రీనివాస్, మండల కార్యదర్శి అలవాల సత్యవతి లు డిమాండ్ చేశారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో సమస్యలను పరిష్కరించాలని సిపిఎం, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం, సిఐటియుల ఆధ్వర్యంలో శనివారం ఆస్పత్రి ఆవరణలోరోగులతో కలిసి ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ హాస్పటల్ ఇటీవలే డయాలసిస్ సెంటర్ మంజూరు అయిందని వెంటనే డయాలసిస్ సెంటర్ ను ఏర్పాటు చేయాలని, నిర్మాణం పూర్తయి అలంకారప్రాయంగా ఉన్న శవ పరీక్ష గది ని వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు గడ్డిపాటి రాజారావు, వి బి వెంకటేశ్వర్లు, సిహెచ్ మౌనిక, ఏ రామకృష్ణ, డి కై బాబు, జక్కా సత్యం, ఎస్.కె మౌలానా, ఎస్ కె బాజీ,జి వీరభద్రం, ఎస్ నాగరాజు, వార్డు సభ్యులు పూర్ణచంద్రరావు, కోటయ్య, తదితరులు ఉన్నారు

## 20వ తేదీన ప్రజావాణి రద్దు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**(అరికిల్ల జయకుమార్ ప్రజా తీర్పు, మంచిర్యాల మండల్)జూలై 18**



ఉట్నూర్ లోని పి.ఎం.ఆర్.సి. సమావేశ మందిరంలో ఈ నెల 20వ తేదీన జిల్లా స్థాయి అధికారులతో ఉమ్మడి జిల్లా మంత్రి, రాష్ట్ర ఆబ్కారీ మద్యనిషేధ, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు సమీక్ష సమావేశం నిర్వహించనున్నందున 20వ తేదీ సోమవారం రోజున జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం రద్దు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు, దరఖాస్తుదారులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని తెలిపారు.

# సీఎం రేవంత్ రెడ్డి ని కలిసిన ఎమ్మెల్యే గడ్డం వినోద్

- పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని వినతి

**(వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాప్ రిపోర్టర్) జూలై 18**



మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి శాసనసభ్యులు,గడ్డం వినోద్ వెంకటస్వామి, సతీమణి రమాదేవి మేడం ఆయన కుమార్తె వర్ష మేడం దంపతులతో కలిసి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి బెల్లంపల్లి పట్టణ సమస్యలు,పట్టణంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులకు సంబంధించి నిధుల మంజూరు విషయమై వినతిపత్రం అందజేసిన బెల్లంపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి దావ స్వాతి-రమేష్ బాబు బెల్లంపల్లి మున్సిపాలిటీ పరిధిలో ప్రస్తుతం ఉన్న సమస్యలను, ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను సమగ్రంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి వివరించడం జరిగింది.. పట్టణంలోని ప్రధాన, అంతర్గత రోడ్ల విస్తరణ మరియు మురుగు కాలువల నిర్మాణం మరియు పాత డ్రైనేజ్ వ్యవస్థ పునరుద్ధరణ కోసం వివరించడం జరిగింది.. పట్టణంలోని అన్ని వార్డ్ లలో మౌలిక వసతుల అభివృద్ధి అలాగే, బెల్లంపల్లి పట్టణాన్ని సమగ్రంగా అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజీ కింద నిధులు మంజూరు చేయాలని వినతి పత్రంలో కోరడం జరిగింది.. అదేవిదంగా పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో అవసరమైన అధునాతన వైద్య పరికరాలు, వైద్య నిపుణులను, సరిపడా సిబ్బందిని నియమించాలని కోరడం జరిగింది.. బెల్లంపల్లి పట్టణంలో సింగరేణి ప్రాంతంలో గత కొన్నేళ్లుగా నివాసం ఉంటున్న వారికి 76- జీఓ ప్రకారం ఇళ్ల పట్టాలు ఇచ్చేలా చూడాలని కోరడం జరిగింది.. బెల్లంపల్లి స్థానిక యువతకు నైపుణ్యాలు, ఉపాధి అవకాశాలు కల్పించేందు గాను బెల్లంపల్లి పట్టణంలో అంబేద్కర్ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి గారిని కోరడం జరిగింది.



## పీవీ శ్రీరమణ తండ్రి వెంకయ్య మృతికి ప్రగాఢ సంతాపం తెలిపిన బండి రమేష్

**కూకట్పల్లి, జులై 18(ప్రజాతీర్పు)**

కేపీహెచ్‌బీ 3వ రోడ్డులోని శివాలయం చైర్మన్ పీవీ శ్రీరమణ తండ్రి వెంకయ్య స్వర్గస్తులైనట్లు తెలిసి, టీపీసీసీ ఉపాధ్యక్షులు, కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, తెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్ వారి స్వగృహానికి వెళ్లి వెంకయ్య భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీరమణ తో పాటు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, వెంకయ్య మృతి పట్ల తన ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఈ విషాదాన్ని తట్టుకునే ధైర్యాన్ని ఆ భగవంతుడు కుటుంబ సభ్యులకు ప్రసాదించాలని, వెంకయ్య ఆత్మకు శాంతి చేకూరాలని బండి రమేష్ ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో గొట్టుముక్కల వెంకటేశ్వరరావు, దినేష్, రాజేష్, అరవింద్, గోపాల్, గంధం రాజు, రంగమోహన్, పనీంద్ర, శ్రీనివాస్ బాబు, ఎల్లేష్ యాదవ్, నరసింహ, శ్రీకాంత్ పటేల్, రవి, రజిత, సుజాత, వాణి తదితరులు పాల్గొని వెంకయ్య భౌతిక కాయానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.



## బాచుపల్లి డబుల్ బెడ్‌రూమ్ కాలనీలో ఉచిత వైద్య శిబిరం

**(వినోద్, ప్రజా తీర్పు,?బాచుపల్లి మేడ్చల్) జులై 18**

బాచుపల్లిలోని డబుల్ బెడ్‌రూమ్ గృహ సముదాయాలలో మల్లారెడ్డి నారాయణ హాస్పిటల్ యాజమాన్యం మరియు తెలంగాణ డిగ్నిటీ హౌసింగ్ కాలనీస్ 2బి ఎచ్ కె జాయింట్ యాక్షన్ కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం ఉచిత మెగా ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. ?ఈ శిబిరానికి స్థానిక డబుల్ బెడ్‌రూమ్ నివాసితుల నుండి విశేష స్పందన లభించింది. పెద్ద సంఖ్యలో హాజరైన ప్రజలు తమ ఆరోగ్య సమస్యలను వైద్య నిపుణులకు వివరించి, తగిన పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా రోగులకు ఉచితంగా మందులను కూడా పంపిణీ చేశారు.?నిర్వాహకులకు కృతజ్ఞతలు ?ఈ సామాజిక సేవా కార్యక్రమాన్ని ముందుండి నడిపించిన జాయింట్ యాక్షన్ కమిటీ ప్రతినిధులు: దుర్గాప్రసాద్, ?నీలకంఠం, ?మోహన్,?సంజీవ్, ?నీలిమ,?అపర్ణ,?శ్రీనివాస్ చారి ?ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన కమిటీ సభ్యులకు మరియు నిరుపేదలకు ఉచిత వైద్య సేవలు అందించిన మల్లారెడ్డి నారాయణ హాస్పిటల్ వైద్య బృందానికి, సిబ్బందికి డబుల్ బెడ్‌రూమ్ కాలనీ నివాసితులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.




## తల్లిదండ్రుల సహకారంతోనే విద్యలో ఉత్తమ ఫలితాలు : హెచ్ఎం నరసింహారావు

**మంథని, జూలై-18 (ప్రజాతీర్పు)**

మంథని మండలంలోని ఆరెంద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం తల్లిదండ్రులు--ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యా సంవత్సరంలో విద్యార్థుల విద్యా ప్రగతి మరింత మెరుగుపడేలా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సమిష్టిగా కృషి చేయాలని ప్రధానోపాధ్యాయులు ఈదులపల్లి నరసింహారావు సూచించారు. సమావేశంలో తల్లిదండ్రులతో పలు అంశాలపై వాగ్దానం చేయించారు. పిల్లలను ప్రతిరోజు పాఠశాలకు పంపించడం, ఏదైనా కారణంతో హాజరు కాకపోతే ఉపాధ్యాయులకు సమాచారం ఇవ్వడం, ఇంటి వద్ద ప్రతిరోజు చదివించడం, ప్రతి తల్లిదండ్రుల సమావేశానికి హాజరై విద్యార్థుల ప్రగతిపై చర్చించడం, ప్రతి నెల పాఠశాలకు వచ్చి ఉపాధ్యాయులతో విద్యార్థుల అభివృద్ధిపై మాట్లాడడం, పాఠశాలలో జరిగిన విషయాలను ప్రతిరోజు ఇంట్లో పిల్లలతో చర్చించడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. అనంతరం ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో విద్యార్థులు విషయాల వారీగా ప్రదర్శనలు నిర్వహించారు. భౌతిక శాస్త్రంలో "ఆమ్ల--క్షార తటస్థీకరణ" పై చేసిన ప్రయోగం తల్లిదండ్రులను ఆకట్టుకుంది. గణితంలో "పూర్ణాంకాలు" అంశంపై కృత్యం, ఇంగ్లీషులో "నీరు లేకపోతే జీవం లేదు" అనే అంశంపై విద్యార్థులు చేసిన ప్రసంగం, హిందీలో ఆరో తరగతి విద్యార్థులు చేసిన స్వీయ పరిచయం ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జే. రామస్వామి, ఉపాధ్యాయులు బి. శ్రీలత, ఎం.డి. గియాజుద్దీన్, వి. సహేందర్, పి. పద్మజ, ఎ. మమత, కె. శ్రీవాణి, సి ఆర్ పి మల్లయ్య, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మద్యం మత్తులో వాహనాలు నడిపిన ఇద్దరికి రెండ్రోజుల జైలు శిక్ష

**(జక్కుల ఫాల్గుణ, ప్రజా తీర్పు భద్రాద్రి కొత్తగూడెం) జూలై 18**



మద్యం మత్తులో వాహనాలు నడిపిన ఇద్దరు వ్యక్తులకు రెండ్రోజుల జైలు శిక్ష విధిస్తూ కొత్తగూడెం రెండవ అదనపు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ బి. రవికుమార్ శనివారం తీర్పు వెలువరించారు. పూసగూడెం సుబ్బనపల్లికి చెందిన పద్దాం నవీన్ 29-06-2026న 250 శాతం మద్యం మత్తులో వాహనం నడుపుతూ పాల్వంచ రూరల్ పోలీసులకు పట్టుబడ్డాడు. అలాగే ఇల్లందు లక్ష్మీనగర్‌కు చెందిన బెల్లం మధు కుమార్ 28-06-2026న 314 శాతం మద్యం మత్తులో వాహనం నడుపుతూ కొత్తగూడెం ట్రాఫిక్ పోలీసులకు చిక్కాడు. ఇద్దరూ కోర్టులో నేరాన్ని అంగీకరించడంతో రెండ్రోజుల జైలు శిక్ష విధిస్తూ మేజిస్ట్రేట్ తీర్పు ఇచ్చారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలు కొనసాగుతాయని మేజిస్ట్రేట్ హెచ్చరించారు.

# చెరువులో పడి పశువుల కాపరి మృతి

**ఎండపల్లి జులై 18 (ప్రజాతీర్పు)**



ప్రమాదవశాత్తు చెరువులో పడి పశువుల కాపరి మృతి చెందిన విషాదకర సంఘటన ఎండపల్లి మండలంలో చోటుచేసుకుంది. వెల్గటూర్ ఎస్సై పి. ఉదయ్ కుమార్ కథనం మేరకు జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలంలోని కొండాపూర్ గ్రామానికి చెందిన పశువుల( బర్రెలు) కాపరి ఎలుక లస్మయ్య (68) గ్రామంలోని బర్రెలు మేపుకుంటూ జీవిస్తాడు.రోజువారి లాగే ఈనెల 17 న శుక్రవారం ఉదయం గ్రామంలోని బర్రెలను మేపుకుంటూ చెరువు వద్దకు వెళ్లాడు. బర్రెలు మేత మేసుకుంటూ చెరువులోకి పోగా, వాటిని తోలడానికి లస్మయ్య చెరువులోకి దిగగా, ప్రమాదవశాత్తు బురద నీటిలో మునిగి మరణించినాడని మృతిని భార్య ఎలుక దేవేంద్ర ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఉదయ్ కుమార్ వెల్లడించారు.



# ఘనంగా జగన్నాథ్ రథయాత్ర...

## సేవలో ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్.

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) జూలై 18.**

జగన్నాథుని కృపతో సమృద్ధిగా వర్షాలు పడాలి. ఎల్ నీ నో ప్రభావం త్వరగా తొలగిపోవాలి.... ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ఇస్కాన్ వారి ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా కేంద్రంలో పార్కు దగ్గర ఏర్పాటు చేసిన జగన్నాథ రథ యాత్ర ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ . రథయాత్ర వెంబడి అధిక సంఖ్యలో మహిళలు, పిల్లలు భజనలు చేసుకుంటూ నడిచారు. రోడ్డు పై రంగు రంగుల రంగవల్లికలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో నాయకులు సమిండ్ల శ్రీనివాస్,శివ కేసరి బాబు,భక్తులు,తదితరులు పాల్గొన్నారు.




# విద్యార్థులు అన్ని రంగాలల్లో రాణించాలి

## మున్సిపల్ చైర్ పర్సన్ పెండెంశ్రీలక్ష్మీరామానంద్

**నర్సంపేట రూరల్, జూలై 18, ప్రజా తీర్పు ప్రతినిధి**

సెయింట్ మేరీస్ పాఠశాల మహేశ్వరంలో నేడుశనివారం నాడు నిర్వహించిన (ట్రై బ్లజ్ ) విద్యార్థులు అన్నిరంగాలలోప్రకాశించాలనే ఉద్దేశంతో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నర్సంపేట మున్సిపల్ చైర్ పర్సన్ టీపీసీసీ సభ్యులు పెండం లక్ష్మీరామానంద్ పాల్గొన్నారు.పాఠశాలకు విచ్చేసిన ముఖ్య అతిథులను విద్యార్థి విద్యార్థినిలు స్వాగతం పలికివారికి పుష్ప గుచ్ఛాలు అందించారు, విద్యార్థి నాయకులుగా ఎన్నికైన విద్యార్థులకు బ్యాడ్జి అందించి విద్యార్థులనుఅభినందించారు.పాఠశాలప్రధానోపాధ్యాయులు సిస్టర్ స్పందన కరస్పాండెంట్ రష్మిత సిస్టర్ మారియా సిస్టర్ ప్రమీల కలిసి చైర్ పర్సన్ టీపీసీసీ సభ్యులు పెండెం శ్రీలక్ష్మీరామానంద్ ను సన్మానించారు.ఈ సందర్భంగా నర్సంపేట మాట్లాడుతూ విద్యార్థులు అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతూ దినదిన ప్రవర్తమానంగా వివిధ రంగాలలో నైపుణ్యాలను పెంపొందించుకోవాలని వారు అన్నారు, విద్యార్థి దశలోనే ఉపాధ్యాయుల బోధనల ఆలకించి అన్ని రంగాల మెలుపవలెను తెలుసుకోవాలని తెలియజేశారు, విద్యార్థులు చెడు వ్యసనాలకు అలవాటు కాకుండా స్పోర్ట్స్ మరియు వ్యాయామంపై దృష్టిసారించాలనివిద్యార్థులకు సూచించారు.



# తల్లిదండ్రులను కోల్పోయిన ముగ్గురు చిన్నారులకు జి.పి.ఓ చేయూత

- రాపల్లి గ్రామంలో రూ.5 వేల ఆర్థిక సహాయం అందజేత
- అనాథలైన చిన్నారులను ఆదుకోవాలని గ్రామస్థుల విజ్ఞప్తి

**( కుమారస్వామి ప్రజా తీర్పు జగిత్యాల రూరల్ )జూలై 18**

జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం రాపల్లి గ్రామంలో విషాదం నెలకొంది. గ్రామానికి చెందిన కళ్లేపల్లి గౌతమి, హరీష్ ఇటీవల మృతి చెందడంతో వారి ముగ్గురు చిన్నారులు తల్లిదండ్రుల ప్రేమకు దూరమై అనాథలుగా మిగిలారు. ప్రస్తుతం వారి ఆలనా పాలన చూసే వారు లేకపోవడంతో చిన్నారుల భవిష్యత్తుపై ఆందోళన వ్యక్తమవుతోంది.ఈ విషాదాన్ని తెలుసుకున్న రాపల్లి గ్రామ జి.పి.ఓ సంధ్య వారి కుటుంబ సభ్యులు మానవత్వాన్ని చాటుతూ బాధిత కుటుంబానికి రూ.5,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా చిన్నారులకు ధైర్యం చెప్పి, కుటుంబానికి తమ వంతు అండగా ఉంటామని తెలిపారు.చిన్నారులు ప్రస్తుతం అమ్మమ్మ సంరక్షణలో ఉన్నప్పటికీ, ఆమె ఆర్థిక పరిస్థితి కూడా అత్యంత దయనీయంగా ఉండటంతో వారి పోషణ, విద్య, భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారింది. కడు పేదరికంలో జీవిస్తున్న ఈ కుటుంబానికి మరింత సహాయం అవసరమని గ్రామస్థులు తెలిపారు.ఈ నేపథ్యంలో ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, స్వచ్ఛంద సంస్థలు, దాతలు, గ్రామస్థులు ముందుకు వచ్చి ఆ ముగ్గురు చిన్నారుల విద్య, పోషణ, భవిష్యత్తుకు అండగా నిలవాలని స్థానికులు హృదయపూర్వకంగా విజ్ఞప్తి చేస్తున్నారు. మానవత్వంతో స్పందించి ఈ చిన్నారుల జీవితాల్లో వెలుగులు నింపాలని పలువురు కోరుతున్నారు.

# న్యాయ పోరాటంతో రైతుల విజయం

- రైతుల భూముల్లో జోక్యం వద్దని హైకోర్టు ఆర్డర్
- చామనపల్లిలో రైతుల సంబరాలు
- దుక్కి దున్నిన బిజెపి నేత కొయ్యల ఏమాజి

**(వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) జులై 18**



భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, సీనియర్ న్యాయవాది కొయ్యల ఏమాజి న్యాయ పోరాటంతో రైతులు విజయం సాధించారు. వారి కళ్ళల్లో ఆనందం కలిగింది. గ్రామంలో బ్యాండ్ బాజాలతో సంబరాలు చేసుకున్నారు. ఎట్టకేలకు న్యాయ పోరాటంతో వారి భూములు వారికి దక్కాయి. రైతుల భూముల్లో జోక్యం చేసుకోవద్దని తెలంగాణ రాష్ట్ర ఉన్నత న్యాయ స్థానం అటవీశాఖ అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేసింది. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, సీనియర్ న్యాయవాది కొయ్యల ఏమాజి భూముల్లో దుక్కి దున్ని వారికి అండగా నిలిచారు. ఈ సంఘటన మంచిర్యాల జిల్లా వేమనాపల్లి మండలం చామనపల్లి గ్రామంలో చోటు చేసుకున్నది. వివరాల్లోకి వెళితే వేమనపల్లి మండలం చామనపల్లి గ్రామానికి చెందిన నిరుపేద రైతులు గత యాభై ఏళ్లుగా సర్వే నెంబర్ 65, 67 లో సాగు చేస్తున్నారు. వారికి ప్రభుత్వం పట్టాలు ఇవ్వడం జరిగింది. కానీ అటవీశాఖ అధికారులు ఇటీవల జోక్యం చేసుకొని ఈ భూములు అటవీశాఖకు చెందినవని రైతులను సాగు చేయనివ్వకుండా అడ్డుకుంటున్నారు. ఈ విషయాన్ని జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకపోవడంతో బిజెపి రాష్ట్ర నేత కొయ్యల ఏమాజి ఆధ్వర్యంలో అనేక పోరాటాలు చేశారు. అయినా అటవీశాఖ అధికారులు రైతులను వేధిస్తూ కేసులు నమోదు చేసి జైలుకు పంపించారు. దీనిని తీవ్రంగా పరిగణించిన కొయ్యల ఏమాజి తెలంగాణ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానంలో కేసు వేశారు. రైతుల పక్షాన పోరాటం చేసి విజయం సాధించారు. ఈ రోజు కోర్టు ఆర్డర్ తీసుకొని గ్రామానికి వెళ్ళారు. గ్రామంలో ఆయనకు బ్యాండు బాజాలతో రైతులు, మహిళలు ఘనంగా స్వాగతం పలికారు. వారి భూముల్లో వెళ్ళి దుక్కి దున్నిన ఏమాజి అటవీశాఖ అధికారులను హెచ్చరించారు. రైతుల భూముల్లో జోక్యం చేసుకుంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తున్నదని హెచ్చరించారు. రైతులు బాధలు పడుతుంటే బెల్లంపల్లి ఎమ్మెల్యే వినోద్ హైద్రాబాద్ లో జల్సాలు చేస్తున్నారని విమర్శించారు. దళిత, గిరిజన ప్రజలు బాధల్లో వారి ఓట్లతో గద్దెనెక్కిన ఎమ్మెల్యే వినోద్, ఎంపీ గడ్డం వంశీ చలనం లేకుండా ఉన్నారని, వారు తమ పదవులకు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు కేశవరెడ్డి, తుల మధుసూదన్ రావు, బిజెపి మండల అధ్యక్షుడు ఏట రవికుమార్ , రామయ్య యాదవ్, మడిపెల్లి సత్యం, లావణ్య, ముల్కల సత్యనారాయణ, జుమ్మిడి వెంకటేష్, బానయ్య, సతీష్, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.



# మేడిపల్లి లో ఆర్ఎస్ బ్రదర్స్ షాపింగ్ మాల్ ఘన ప్రారంభం

- ముఖ్య అతిథిగా సినీ నటుడు అక్కినేని నాగ చైతన్య కుటుంబ సభ్యులతో హాజరు.

**మేడిపల్లి, జూలై 18. ( ప్రజాతీర్పు )**

మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా, బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని మేడిపల్లిలో ఆర్ఎస్ బ్రదర్స్ నూతన షాపింగ్ మాల్ అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సినీ నటుడు అక్కినేని నాగచైతన్య తన కుటుంబ సభ్యులతో కలిసి హాజరై రిబ్బన్ కట్ చేసి మాల్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాల్ యాజమాన్యం అతిథులను ఘనంగా స్వాగతించింది. ప్రారంభోత్సవానికి భారీ సంఖ్యలో అభిమానులు, స్థానిక ప్రజలు తరలివచ్చి సందడి చేశారు. మాల్ పరిసరాలు పండుగ వాతావరణాన్ని తలపించాయి.ఈ సందర్భంగా సినీ నటుడు నాగచైతన్య మాట్లాడుతూ, మేడిపల్లి వంటి అభివృద్ధి చెందుతున్న ప్రాంతంలో ఈ తరహా ఆధునిక షాపింగ్ మాల్ ప్రారంభం కావడం ఆనందకరమని తెలిపారు. ప్రజలకు నాణ్యమైన వస్తువులు ఒకే చోట అందుబాటులో ఉండేలా ఈ మాల్ సేవలు అందిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కూడా కలుగుతాయని పేర్కొన్నారు. ఆర్ఎస్ బ్రదర్స్ యాజమాన్యం మాట్లాడుతూ, వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా అత్యాధునిక సౌకర్యాలతో మాల్‌ను రూపుదిద్దామని తెలిపారు. తక్కువ ధరలకు మెరుగైన నాణ్యత గల ఉత్పత్తులను అందించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వ్యాపారవేత్తలు, కాలనీ సభ్యులు, అభిమానులు పాల్గొన్నారు.



# సోసైటీ చైర్మన్ వల్లె శ్రీనివాస్‌ను సన్మానించిన ఎల్ ఐసి ఏఓఐ సంఘ బాధ్యులు

**నర్సంపేట టౌన్ జూలై18 :ప్రజా తీర్పు**

ఖానాపురం సోసైటీ చైర్మన్ గా నియామకమైన వల్లె శ్రీనివాస్ యాదవ్ ను ఎల్ ఐసి ఏఓఐ (సీఐటీయు) నర్సంపేట ఎల్ ఐసీ బ్రాంచీ ఏజెంట్లు ఖానాపురం సోసైటీ కార్యాలయంలో శనివారం పూలమాల శాలువలతో సత్కారించారు ఏల్ ఐసీ ఏజెంటుగా ఎల్ ఐసి ఏఓఐ (సీఐటీయూ) నర్సంపేట బ్రాంచీ అధ్యక్షుడిగా సేవలు అందిచిన వల్లె శ్రీనివాస్ రైతులకు అదే స్థాయిలో విశేష సేవలు అందించి మంచి పేరు ప్రఖ్యాతలు గడించాలని ఈసందర్భంగా ఎల్ ఐసి ఏఓఐ బాధ్యులు అకాంక్షించారు.ఈకార్యక్రమంలో ఎల్ ఐసి ఏఓఐ (సీఐటీయు) రాష్ట్ర కోశాధికారి కొత్తపల్లి రాంనర్సయ్య , జోనల్ కమిటి మెంబర్ మొద్దు రమేష్ ,ఎల్ ఐసి ఏఓఐ (సీఐటీయు) రాష్ట్ర కమిటి మెంబర్ ఎస్ .శ్రీనివాస్ , నర్సంపేట బ్రాంచీ ,ఎల్ ఐసి ఏఓఐ అధ్యక్షుడు పొనుగోటి సుధాకర్ రావు ,డివిజన్ కార్యదర్శి పడిదెం కట్టస్వామి ,కె.రవికుమార్ ,ఎం..గణేష్ ,బి.రమేష్ ,ఎండీ సుభానోద్ధిన్ ,కె.రఘుపతి ,ఎ.రవి, బాబురావు పాల్గోన్నారు.



# మాసాయిపేట మండలంలో అభివృద్ధి దిశగా బొమ్మరం గ్రామం

- ఎంపీపీ స్కూల్ ప్రహరీ గోడ, ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశంలో పాల్గొన్న నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఆవుల రాజు రెడ్డి.

**( వంజరపు ఎల్లం ప్రజా తీర్పు ప్రతినిధి మాసాయిపేట్ ) జూలై 18**

మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గంలోని మాసాయిపేట్ మండలంలోని బొమ్మారం గ్రామం సర్పంచ్ మట్టల రమేష్ ఆధ్వర్యంలో గ్రామంలోని ఎంపీపీ ఎస్ స్కూల్ ప్రహరి గోడకు భూమి పూజ చేసిన నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి అనంతరం గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తి చేసిన గొల్లపల్లి సత్యనారాయణ ఇంటికి వెళ్లి గృహప్రవేశంలో పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ కాంగ్రెస్ హయాంలో ప్రతి గ్రామం అభివృద్ధి చెందాలని కృత నిశ్చయంతో పని చేస్తుందని తెలిపారు. గ్రామస్తులతో కలిసి గ్రామానికి కావాల్సిన బీటీ రోడ్డు ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయులు రమాదేవి, పంతులు రామచంద్రం,మాసాయిపేట సర్పంచ్ వీరన్నగారి కృష్ణారెడ్డి, గ్రామ సెక్రటరీ ఉప సర్పంచ్ వర్డ్ సభ్యులు గ్రామస్తులు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎస్ బి ఐ. లైఫ్ చైల్డ్ పాలసీ కింద రూ.5 లక్షల డెత్ క్లైయిమ్ అందజేత.

**నర్సంపేట టౌన్ జూలై 18 ప్రజా తీర్పు**



అనారోగ్యంతో ఇటీవల మృతి చెందిన హాట్కర్ రవికుమార్ కుటుంబానికి ఎస్ బి ఐ. లైఫ్ ఇన్సూరెన్స్ చైల్డ్ పాలసీ కింద రూ.5 లక్షల డెత్ క్లైయిమ్ చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా నామినీ నగ్మా మాట్లాడుతూ, క్లిష్ట సమయంలో ఎస్ బి ఐ. లైఫ్ ఇన్సూరెన్స్ తమ కుటుంబానికి రూ.5 లక్షల డెత్ క్లైయిమ్ అందించి ఆర్థికంగా అండగా నిలిచినందుకు సంస్థకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. బ్రాంచ్ మేనేజర్ బండి నరేష్ మాట్లాడుతూ, చైల్డ్ పాలసీ ద్వారా రూ.5 లక్షల బీమా రక్షణతో పాటు, పాలసీదారుడు మరణించిన తర్వాత మిగిలిన ప్రీమియంలను ఎస్ బి ఐ. లైఫ్ చెల్లిస్తుందని, పాలసీ మెచ్యూరిటీ సమయంలో పిల్లల ఉన్నత విద్య, వివాహం వంటి అవసరాల కోసం పూర్తి మెచ్యూరిటీ మొత్తాన్ని అందజేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డెవలప్మెంట్ మేనేజర్లు మరియు లైఫ్ మిత్రలు విజయ్ గౌడ్, తిరుపతి, ధరవాతు దేవేందర్, వజ్జ సంతోష్ పాల్గొన్నారు. లైఫ్ మిత్ర ధరవాతు దేవేందర్ మాట్లాడుతూ, ప్రతి కుటుంబం తప్పనిసరిగా బీమా పాలసీ తీసుకుని తమ కుటుంబ భవిష్యత్తుకు ఆర్థిక భద్రత కల్పించాలని సూచించారు. లైఫ్ మిత్ర వజ్జ సంతోష్ మాట్లాడుతూ, "ప్రతి ఇంటికి బీమా -- ప్రతి కుటుంబానికి ధీమా"

# రజక కుటుంబాలపై మడేలయ్య దీవెనలు ఉండాలి

- మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మీరామానంద్


**నర్సంపేట టౌన్ జూలై 18 ప్రజా తీర్పు**



నర్సంపేట పట్టణానికి చెందిన రజక సంఘం ఆధ్వర్యంలో మడేలయ్య బోనాల పండుగ భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు, బోనాల పండుగకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన నర్సంపేట మున్సిపల్ చైర్ పర్సన్ టీపీసీసీ సభ్యులు శ్రీలక్ష్మీరామానంద్ మడేలయ్య ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మడేలయ్యను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు .. మడేలయ్య కుల సంఘ బాధ్యులు మున్సిపల్ చైర్ పర్సన్ టీపీసీసీ సభ్యులు పెండెం శ్రీలక్ష్మీరామానంద్ ని చాలువలతో ఘనంగా సత్కరించడం జరిగింది.. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీలక్ష్మీరామానంద్ మాట్లాడుతూ ఆ మహాదేవుడు మడేలయ్య ఆశీస్సులు రజక కుల బాంధవులకు కుటుంబ సభ్యులకు ఎల్లప్పుడు అందించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని అన్నారు.. ఈ కార్యక్రమంలో కొల్లూరి లక్ష్మీనారాయణ, కొల్లూరి శ్రీహరి, ఐలోని శ్రీనివాస్, మార్కెట్ డైరెక్టర్ కొల్లూరి మధుకర్, కొల్లూరి భాస్కర్, రాయరాకుల శ్రీనివాస్, గుడికందుల సదానందం, ఉప్పుల పరమేశ్వర్, పొదిల్ల రామ్ చందర్, నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తుమ్మలపెల్లి సందీప్, యూత్ కాంగ్రెస్ నాయకులు ఉప్పుల షాలోమ్, చిక్కటి శివమణి, గుడికందుల శీను, వావిళ్ళ ఈశ్వర్, రజక కుల సంఘం నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# వర్గ రాజకీయాల మధ్య నలిగిపోతున్న గొల్లగూడెం

(జక్కుల ఫాల్గుణ, , ప్రజా తీర్పు భద్రాద్రి కొత్తగూడెం) జూలై 18




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిధిలోని గొల్లగూడెం గ్రామం గత 50 సంవత్సరాలుగా వర్గ రాజకీయాలకు కేంద్రంగా మారి అభివృద్ధికి దూరమవుతోందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దాదాపు 100 కుటుంబాలు నివసిస్తున్న ఈ గ్రామంలో రెండు రాజకీయ వర్గాల ఆధిపత్య పోరు కారణంగా గ్రామ సమస్యలు సంవత్సరాలుగా అలాగే కొనసాగుతున్నాయని ప్రజలు చెబుతున్నారు. గ్రామంలో ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలకు వెళ్లే దారి అత్యంత దయనీయంగా మారింది. రహదారి నిర్మాణం విషయంలో రెండు వర్గాలు ఒకరిపై ఒకరు బాధ్యత నెట్టివేస్తుండటంతో చిన్నారులు బురదలోనే పాఠశాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్లు, డ్రైనేజీ, తాగునీటి వంటి కనీస మౌలిక వసతులు కూడా ఇప్పటికీ పూర్తిస్థాయిలో అందడం లేదని గ్రామస్థులు వాపోతున్నారు. గ్రామంలో గత ఐదు దశాబ్దాలుగా రాజకీయ నాయకుల మాటలు నమ్మి ఒకరిపై ఒకరు కేసులు పెట్టుకోవడం సాధారణమైందని, ఒకే కుటుంబానికి చెందిన వారు కూడా రెండు వర్గాలుగా విడిపోయి కోర్టులు, పోలీస్ స్టేషన్ల చుట్టూ తిరిగిన సంఘటనలు ఎన్నో జరిగాయని గ్రామ పెద్దలు చెబుతున్నారు. గతంలో వందల సంఖ్యలో కేసులు నమోదై అనేక కుటుంబాలు ఆర్థికంగా, సామాజికంగా నష్టపోయాయని, రాజకీయాలకు సంబంధం లేని ఇతర కుటుంబాలు కూడా ఈ వర్గపోరుతో ఇబ్బందులు ఎదుర్కొన్నాయని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల విషయంలో కూడా గ్రామ ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఏ ప్రభుత్వ పథకం వచ్చినా రెండు వర్గాలకు చెందిన నాయకులు, వారి కుటుంబ సభ్యులు లేదా అనుచరులకే ఎక్కువగా లబ్ధి చేకూరుతోందని, నిజంగా అర్హులైన పేద కుటుంబాలు మాత్రం ప్రభుత్వ పథకాలకు దూరమవుతున్నాయని ఆరోపిస్తున్నారు. ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులపై కూడా గ్రామంలో అసంతృప్తి వ్యక్తమవుతోంది. గ్రామంలో రెండు వర్గాలకు చెందిన కుటుంబాలకే ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యాయని, దాదాపు 10 నుంచి 15 వరకు అర్హులైన పేద కుటుంబాలకు ఇప్పటికీ ఒక్క ఇల్లు కూడా మంజూరు కాలేదని గ్రామస్థులు వాపోతున్నారు. అధికారులు గ్రామంలో క్షేత్రస్థాయిలో విచారణ నిర్వహించి, నిజమైన అర్హులను గుర్తించి పారదర్శకంగా ఇళ్లను కేటాయించాలని ప్రజలు కోరుతున్నారు. ఈ రెండు వర్గాల రాజకీయ పోరు కారణంగా గ్రామంలో అభివృద్ధి పూర్తిగా నిలిచిపోయిందని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. “ఈ వర్గపోరు వల్ల మా ఊరు అభివృద్ధి చెందడం లేదు. మా పిల్లల భవిష్యత్తు, మా జీవితాలు ఇబ్బందుల్లో పడుతున్నాయి. రాజకీయ కక్షలు వీడి గ్రామాభివృద్ధిపై దృష్టి పెట్టేలా అధికారులు, ప్రజాప్రతినిధులు చర్యలు తీసుకోవాలి. గ్రామంలో ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చి అందరూ ఐక్యంగా ముందుకు సాగేందుకు కృషి చేయాలి” అని గ్రామ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. గ్రామ సమస్యలపై సంబంధిత అధికారులు వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.



## సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్బీ

బీర్పూర్ జులై 18 (ప్రజా తీర్పు )

బీర్పూర్ మండలలో కమ్మునూరు గ్రామంలో పోచమ్మ తల్లి ఆలయానికి 10లక్షల నిధులతో ప్రారంభించనున్న సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేసి బీర్పూర్ మండల కొల్వాయి గ్రామంలో సీత రామ ఆలయం ఆవరణలో వానలు కురవాలని గ్రామస్తులు చేస్తున్న వరద పాశం కార్యక్రమంలో పాల్గొని వానలు కురవాలని గ్రామస్తులతో కలసి పూజ కార్యక్రమాలలో పాల్గొన్న జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ భీమేష్,ఎమ్మార్వో సుజాత, పాక్స్ చైర్మెన్ నవీన్ రావు,మండల పార్టీ అధ్యక్షుడు నారపాక రమేష్,సర్పంచ్ లు తోట శ్రీనివాస్,రంగు లక్ష్మణ్,రాజగోపాల్,మాజీ సర్పంచ్ బండెల మరియ రాజేశం,జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శినరేందర్,రామకిష్టు గంగాధర్,సర్పంచులు చిక్రంమారుతి,సాగర్,సతీష్,నర్సయ్య,సుశీన్,హరీష్, శ్రీలత రాజకుమార్,మండల గ్రామ నాయకులు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి లక్ష్మణ్ కుమార్ సహకారంతోలో వోల్టేజి సమస్యకు పరిష్కారం

(కుమారస్వామి ప్రజా తీర్పు జగిత్యాల రూరల్) జూలై 18



జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలంలోని రాములపల్లి అనుబంధ గ్రామమైన రాంనగర్ లో గత కొన్ని రోజులుగా లోవోల్టేజ్ సమస్యతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనగా ఇట్టి విషయాన్ని స్థానిక నాయకులు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కడారి తిరుపతి సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారి దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే స్పందించి సంబంధిత విద్యుత్ శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేయగా అధికారులు స్పందించి ఈరోజు నూతన్ ట్రాన్స్ఫర్మర్ అమర్చగా రాంనగర్ ప్రజల కోరిక మేరకు ట్రాన్స్ఫర్మర్ మంజూరు చేసి సమస్యకు పరిష్కారం చూపించిన మంత్రిగారికి మరియు విద్యుత్ శాఖ అధికారులకు ధన్యవాదాలు తెలియజేస్తూ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కడారి తిరుపతి,వెంగళాయిపేట సర్పంచ్ మోకెనపల్లి గోపాల్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ చెట్ల కిషన్,లైన్ మెన్ సంజీవ్ రాములపల్లి గ్రామ వార్డు సభ్యులు మహేశుని లీలావతి శంకర్,గురిజాల మల్లేశం,దీకొండ మహేందర్, సుంకె శ్రీలత అనిల్,ఓరుపుల కుమార్ యముండ్ల కనకేష్,కడారి మల్లయ్య,బీర్ల ఐలయ్య,అత్తెన తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



## నాగారం డివిజన్‌లో రథయాత్రలో పాల్గొన్న మాజీ కాంగ్రెస్ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్ రెడ్డి

(వినోద్, ప్రజా తీర్పు, నాగారం, మేడ్చల్) జూలై 18

మేడ్చల్ జిల్లా నాగారం డివిజన్ పరిధిలోని సెర్నిటీ మోడల్ హైస్కూల్ కరస్పాండెంట్ నోముల వసంత్ జంగారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ జగన్నాథ రథయాత్ర భక్తిశ్రద్ధల నడుమ ఘనంగా జరిగింది. ఈ ఆధ్యాత్మిక వేడుకలో నాగారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి పాల్గొని జగన్నాథ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. రథయాత్రలో సెర్నిటీ మోడల్ హైస్కూల్ యాజమాన్యం, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులతో కలిసి భక్తిశ్రద్ధలతో రథాన్ని లాగి స్వామివారి ఆశీస్సులు పొందారు. భక్తుల జై జగన్నాథ్ నినాదాల మధ్య రథయాత్ర ఉత్సాహభరితంగా సాగింది. ఈ సందర్భంగా ముప్పు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, శ్రీ జగన్నాథ స్వామివారి అనుగ్రహంతో ప్రజలందరూ సుఖశాంతులు, ఆయురారోగ్యాలతో జీవించాలని, రాష్ట్రంలో సౌభాగ్యం, శాంతి నెలకొనాలని ఆకాంక్షించారు. సమాజంలో ఐక్యత, సోదరభావం పెంపొందించడంలో ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కొడిమల కొండల్ రెడ్డి, రవీందర్ రెడ్డి, సుర్వి రాజుగౌడ్, చెన్నుపాటి సుబ్బారావు తదితరులు పాల్గొని రథయాత్రను విజయవంతం చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీ జగన్నాథ స్వామివారికి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. జై జగన్నాథ్! జగన్నాథ స్వామివారి కృపాకటాక్షాలు రాష్ట్ర ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని భక్తులు ఆకాంక్షించారు.

## పాలకవర్గం సమావేశంలో పలు తీర్మానాలు

హుస్నాబాద్ జులై 18 ప్రజా తీర్పు రవీందర్



సిద్దిపేట జిల్లా కోహెడ మండలంలోని సముద్రాల గ్రామంలో శనివారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఉప సర్పంచ్ అధ్యక్షతన పాలకవర్గం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మంచినీటి సమస్య, విద్యుత్ దీపాలు, పారిశుద్ధ్యం, దోమల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు మరియు ఇతర ముఖ్య విషయాలపై చర్చించి వార్డు సభ్యుల ఆధ్వర్యంలో తీర్మానాలు చేశారు. ఈ సమావేశంలో గ్రామ కార్యదర్శి జీవన్ రెడ్డి తో పాటు ఒకటో వార్డు సభ్యులు ఉప్పరపల్లి శ్రీనివాస్, రెండో వార్డు సభ్యులు దానవేని లతరమేష్, నాలుగవ వార్డు పిల్లి సతీష్, ఆరవ వార్డు వేముల విజయ కనకయ్య, ఏడవ వార్డు బైరి మానస సాయి కృష్ణ, ఎనిమిదో వార్డు పిల్లి రజిని శ్రీకాంత్, తొమ్మిదవ వార్డు కానిశెట్టి వీరయ్య, పదో వార్డు శివరాత్రి ఎల్లం,పదకొండవ వార్డు వేల్పుల శ్రీనివాస్ పాల్గొన్నారు.




## ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్‌పై నిరాధార ఆరోపణలు మానుకోవాలి

- గువ్వల బాలరాజు వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలని ఎస్సీ, ఎస్టీ, బీసీ జేఏసీ డిమాండ్

(దుర్గం నగేష్ ప్రజా తీర్పు పెద్దపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్), జూలై 18

బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్‌పై అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు చేసిన ఆరోపణలు పూర్తిగా ఆధారరహితమని, వెంటనే వాటిని ఉపసంహరించుకుని బహిరంగ క్షమాపణ చెప్పాలని ఎస్సీ, ఎస్టీ, బీసీ (జేఏసీ) పెద్దపల్లి జిల్లా కన్వీనర్ మోలుమురి చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. శనివారం పెద్దపల్లి ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రాజకీయ ప్రయోజనాల కోసం వ్యక్తిగత విమర్శలకు దిగడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమన్నారు. కేంద్ర మంత్రి బండి సంజయ్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మెప్పు పొందేందుకే గువ్వల బాలరాజు చౌకబారు రాజకీయాలకు పాల్పడుతూ ఆధారాలు లేకుండా ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్‌పై ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ గురుకుల విద్యా వ్యవస్థ అభివృద్ధికి విశేష కృషి చేశారని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, నిరుపేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంలో కీలక పాత్ర పోషించారని చంద్రశేఖర్ పేర్కొన్నారు. ఆయన నాయకత్వంలో గురుకుల విద్యాసంస్థలు జాతీయ స్థాయిలో గుర్తింపు పొందాయని, వేలాది మంది విద్యార్థులు ఐఐటీలు, ఎన్ఐటీలు, కేంద్ర విశ్వవిద్యాలయాలు, విదేశీ విద్యాసంస్థల్లో ప్రవేశాలు సాధించి ఉన్నత స్థానాల్లో స్థిరపడిన విషయాన్ని గుర్తు చేశారు. ఎలాంటి ఆధారాలు చూపకుండా గురుకులాల్లో అవినీతి జరిగిందంటూ ఆరోపణలు చేయడం బాధ్యతారాహిత్యమని ఆయన అన్నారు. రాజకీయ విభేదాలు ఉంటే విధానాలపై విమర్శలు చేయాలని, వ్యక్తిత్వాన్ని కించపరిచే వ్యాఖ్యలు చేయడం తగదన్నారు. గువ్వల బాలరాజు వెంటనే తన వ్యాఖ్యలను ఉపసంహరించుకుని ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్‌కు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. అరికెల ప్రసాద్, కుమ్మరి శ్రీవాణి, ఎనగందుల నిరంజన్, బొంకూరు నిఖిల్, మోలుమురి మధునయ్య, మోలుమురి అజయ్, మాంధ్రాతి సతీష్, మోలుమురి సన్నీ, కల్వల సదయ్య, అక్కపాక హనుమంతు, కొమ్మురాజుల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## రెండు బైకులు ఎదురెదురుగా ఢీకొన్న ఘటనలో పలువురికి గాయాలు

మహ్మద్ నగర్ / జులై 18( ప్రజా తీర్పు)

మహమ్మద్ నగర్ మండలం బూర్గుల్ గ్రామానికి చెందిన కుమ్మరి రాజు తన కుమార్తె శ్రీవాణిని వైద్యం కోసం శనివారం ఉదయం మహమ్మద్‌నగర్ మండల కేంద్రానికి బైక్‌పై తీసుకెళ్లి తిరిగి వస్తున్న క్రమంలో ప్రమాదం చోటుచేసుకుంది.ఎస్ఐ శివకుమార్ కథనం ప్రకారం.. ఎన్‌హెచ్-765డీ రహదారిపై బాన్సువాడ నుంచి మహమ్మద్‌నగర్ వైపు వస్తున్న బైక్ ఎదురుగా ఢీకొనడంతో కుమ్మరి రాజు, శ్రీవాణితో పాటు అన్నాసాగర్ గ్రామానికి చెందిన పెద్దగోళ్ల సందీప్ తీవ్రంగా గాయపడ్డారు.స్థానికులు వెంటనే క్షతగాత్రులను బాన్సువాడ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు.ఈ ఘటనపై కుమ్మరి రాజు భార్య సుజాత ఇచ్చిన ఫిర్యాదు మేరకు నిజాంసాగర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ జె. శివకుమార్ తెలిపారు.



## దళితుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

- ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌కు ఆల్ సంఘాల ఐక్యవేదిక వినతి

(దుర్గం నగేష్ ,ప్రజా తీర్పు పెద్దపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్), జూలై 18

జిల్లాలో దళితులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఆల్ సంఘాల ఐక్యవేదిక ప్రతినిధులు తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యను కోరారు. శుక్రవారం పెద్దపల్లి జిల్లా సమీకృత కలెక్టరేట్‌లో నిర్వహించిన ఎస్సీ, ఎస్టీ కమిషన్ సమీక్ష సమావేశం సందర్భంగా పాటకుల మహేష్ నాయకత్వంలో కమిషన్ చైర్మన్‌తో పాటు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షకు వినతిపత్రం అందజేశారు. వినతిపత్రంలో జిల్లాలో దళితులపై జరుగుతున్న దాడులు, భూ ఆక్రమణలు, ఆలయ ప్రవేశానికి అడ్డంకులు, భూ వివాదాలు, కుల బహిష్కరణలు, హత్య కేసులు, ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం కింద నమోదైన కేసుల్లో నిందితులపై సకాలంలో చర్యలు తీసుకోకపోవడం వంటి సమస్యలను ప్రస్తావించారు. కుల బహిష్కరణ, భూ వివాదాలకు సంబంధించిన ఫిర్యాదులపై పోలీసులు, రెవెన్యూ అధికారులు, ఇతర ఉన్నతాధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని కమిషన్ దృష్టికి తీసుకెళ్లారు. బాధిత దళిత కుటుంబాలకు తక్షణ న్యాయం అందేలా చర్యలు చేపట్టాలని, పెండింగ్‌లో ఉన్న అట్రాసిటీ కేసులను వేగవంతంగా పరిష్కరించాలని, భూ సమస్యలు, కుల వివక్ష, దాడులకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఐక్యవేదిక నాయకులు కమిషన్ చైర్మన్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు మామిడిపల్లి బాపయ్య, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు, ఆది జాంబవంతు అరుంధతి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కోటగిరి పాపయ్య, మాజీ ఎంపీపీ కవ్వంపల్లి లక్ష్మి, కవ్వంపల్లి దుర్గయ్య, గుల్ల రాజు, బొంకూరి సుభాష్, సలగంటి రామలక్ష్మి, ఉండింటి ప్రభాకర్, రామిల్ల శారద, బోసెల్లి మహేష్, కృష్ణ, వీరయ్య, శంకరయ్య, మల్లేశం, బోధలు, మదెల రాజన్న తదితరులు పాల్గొన్నారు.

## హుండీ లెక్కింపు సిబ్బందిపై నజర్

అయోధ్యలోని రామ మందిర దైనందిన కార్యకలాపాలతో సంబంధం ఉన్న వారినందరినీ పోలీసులు విచారిస్తుండడంతో ఆలయానికి చెందిన విరాళాల చోరీ కేసు దర్యాప్తు పరిధి మరింత విస్తృతమైంది. ఇప్పటి వరకు ఈ కేసులో 8 మందిని పోలీసులు అరెస్టు చేశారు. ఆలయంలో భక్తులు సమర్పించిన కరెన్సీ నోట్లను లెక్కించే పనిలో దాదాపు 50 మంది నిమగ్నమయ్యారని, వీరిని ట్రస్ట్ నిర్వాహకులు లేదా వారికి సన్నిహితంగా ఉండేవారి సిఫార్సుల మేరకు నియమించారని పోలీసు వర్గాలు తెలిపాయి. ఇప్పుడు వారి నేపథ్యాలు, తెలిసిన ఆదాయ వనరులకు మించిన ఆస్తులు ఉండే అవకాశం, అలాగే ట్రస్ట్ కార్యకలాపాలతో సంబంధం ఉన్న కొందరు సీనియర్ ట్రస్ట్ నిర్వాహకులు, ప్రభుత్వ అధికారుల పాత్రపై పోలీసులు ఇప్పుడు ఆరా తీస్తున్నారు. ట్రస్ట్ చేపట్టిన నిర్మాణాలు, భూ కొనుగోళ్లకు సంబంధించిన ఆర్థిక లావాదేవీలు కూడా ఈ దర్యాప్తు పరిధిలోకి వస్తాయని అత్యున్నత స్థాయి వర్గాలు తెలిపాయి.

# ఎస్సీ, ఎస్టీల సమస్యల పరిష్కారానికి సమన్వయంతో చర్యలు





పెద్దపల్లి కలెక్టరేట్‌లో రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ సమీక్ష సమావేశం

(దుర్గం నగేష్ ప్రజా తీర్పు పెద్దపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ), జూలై 18

జిల్లాలో ఎస్సీ, ఎస్టీలపై జరుగుతున్న కులవివక్ష ఘటనలు, అట్రాసిటీ కేసులు, సంక్షేమ పథకాల అమలు, అభివృద్ధి పనులపై తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ శనివారం పెద్దపల్లి కలెక్టరేట్‌లో సమీక్ష నిర్వహించింది. కమిషన్ చైర్మన్ భక్కి వెంకటయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో కమిషన్ సభ్యులు కొంకటి లక్ష్మీనారాయణ, రేణికుంట్ల ప్రవీణ్ పాల్గొని వివిధ అంశాలపై జిల్లా అధికారులతో సుదీర్ఘంగా చర్చించారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, అదనపు కలెక్టర్ అరుణశ్రీ, పెద్దపల్లి డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ (డీసీపీ) రామ్‌రెడ్డి నాయక్‌తో పాటు జిల్లా ఉన్నతాధికారులు, పోలీసు అధికారులు పాల్గొన్నారు. జిల్లాలో నమోదవుతున్న అట్రాసిటీ కేసుల దర్యాప్తు, బాధితులకు అందుతున్న సహాయం, సంక్షేమ కార్యక్రమాల అమలు, అభివృద్ధి పనుల పురోగతిపై అధికారులను కమిషన్ సభ్యులు ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు, మాజీ సర్పంచ్ మామిడిపల్లి బాపయ్య, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, సీనియర్ జర్నలిస్టు బొంకూరి మధు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు మైస రాజేష్, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు కాంపల్లి సతీష్, జిల్లా గౌరవ సలహాదారు కే. లక్ష్మణ్ తదితరులు జిల్లాలో దళితులపై జరుగుతున్న దాడులు, పెండింగ్ అట్రాసిటీ కేసులు, ఇతర సమస్యలను కమిషన్ చైర్మన్, సభ్యుల దృష్టికి తీసుకెళ్లారు. సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఇండిబిల్లి రవీంద్ర కుమార్, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు చలిగంటి రామలక్ష్మి, బహుజన్ సమాజ్ పార్టీ పెద్దపల్లి పట్టణ అధ్యక్షురాలు రామిల్ల శారద, ఆది జాంబవ అరుంధతి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కోటగిరి పాపయ్య, తెలంగాణ లిబరేషన్ ఫ్రంట్ అధ్యక్షుడు మార్వాడి సుదర్శన్, ఆల్ ఎంప్లాయీస్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు లింగమల్ల శంకరయ్య, కొంకటి లింగమూర్తి, రాసపల్లి రవికుమార్, సీనియర్ అడ్వకేట్ బొంకూరి నవీన్, పాటకుల మహేష్, గుల్ల రాజు, బోసెల్లి మహేష్, మాజీ ఎలిగేడు ఎంపీపీ కవ్వంపల్లి దుర్గయ్య, ఏఐటీయూసీ రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ప్రధాన కార్యదర్శి శనిగరపు చంద్రశేఖర్, డీఎస్పీ మాజీ జిల్లా అధ్యక్షుడు కనకం గణేష్, జనగామ స్వప్నతో పాటు వివిధ దళిత, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.



## ప్రతిష్టాత్మకంగా మాసాయిపేట్ మండల కేంద్రంలో ఈత వన మహోత్సవం

**(వంజరపు) ఎల్లం ప్రజా తీర్పు ప్రతినిధి మాసాయిపేట్) జులై 18**

మాసాయిపేట మండల కేంద్రంలో ప్రభుత్వం చేపట్టిన వనమోత్సవ కార్యక్రమాన్ని పర్యావరణ పరిరక్షణ తో పాటు గీత కార్మికులకు భరోసా కల్పించాలన్న లక్ష్యంతో మొదలుపెట్టిన కార్యక్రమం శనివారం మాసాయిపేట్ మండల కేంద్రంలో ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో వనమోత్సవా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు మరియు గౌడ సంఘం నాయకులతో కలిసి పెద్ద ఎత్తున ఈత మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ సీ ఐ నరేందర్ మాట్లాడుతూ ప్రకృతిని కాపాడుకోవడంతోపాటు గీత వృత్తిపై ఆధారపడిన వారికి ఉపాధి కల్పించేందుకు ఈత మొక్కల పెంపకాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కృష్ణారెడ్డి, ఎక్సైజ్ సిఐ నరేందర్, గౌడ సంఘం సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.



## వర్షభావాన్ని ఎదుర్కోవాలంటే ఆరుతడి పంటలే మార్గం : ఏ ఈ ఓ స్వర్ణలత

**నిజాంసాగర్ / జులై 18 ( ప్రజా తీర్పు )**

నిజాంసాగర్ మండలం ఆరేపల్లి గ్రామంలో శనివారం రైతులకు ఎల్-నినో ప్రభావాలు, వాతావరణ మార్పులు మరియు పంటల వైవిధ్యీకరణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ స్వర్ణలత మాట్లాడుతూ.. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృష్ట్యా వరి సాగుకు బదులుగా తక్కువ నీటి అవసరమున్న మొక్కజొన్న, జొన్న, సజ్జలు, పప్పుధాన్యాలు, నువ్వులు, వేరుశెనగ వంటి పంటలను సాగు చేయడం రైతులకు ప్రయోజనకరమని సూచించారు. ఎల్-నినో ప్రభావంతో వర్షపాతం తగ్గే అవకాశం ఉన్నందున నీటిని పొదుపుగా వినియోగించుకోవాలని, పంటల ఎంపికలో వాతావరణ శాఖ హెచ్చరికలు, వ్యవసాయ శాఖ సూచనలను తప్పనిసరిగా పాటించాలని రైతులకు సూచించారు. మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా సాగు పద్ధతులను అవలంబిస్తే దిగుబడులు, ఆదాయం మెరుగుపడే అవకాశాలు ఉంటాయని వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మోహన్, పంచాయతీ కార్యదర్శి బలరాం, జీపీవో, స్థానిక నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## వ్యవసాయ భూమిని అక్రమంగా దున్ని బెదిరింపులు


- బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి.. రామగుండం ఏసీపీకి వృద్ధ రైతు ఫిర్యాదు

**మంథని, జూలై-18 (ప్రజాతీర్పు)**



మంథని మండలం వెంకటాపూర్ గ్రామ శివారులోని తన వారసత్వ వ్యవసాయ భూమిని అక్రమంగా దున్నడంతో పాటు ప్రాణహాని బెదిరింపులకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ వృద్ధ రైతు శనగల గంగయ్య శనివారం రామగుండం ఏసీపీ మడత రమేష్‌కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు.

బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం, వెంకటాపూర్ గ్రామ శివారులో తనకు వారసత్వంగా వచ్చిన వ్యవసాయ భూమిపై తన కూతురు రామిడి పద్మ, అల్లుడు బుచ్చయ్య, మనవడు రామిడి మనోజ్, కోడలు సుశీల అక్రమ రిజిస్ట్రేషన్ పత్రాలు సృష్టించి భూమిపై హక్కు చెలాయించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. అంతేకాకుండా, కొందరు వ్యక్తులు, రాజకీయ నాయకుల మద్దతుతో తనను వ్యవసాయం చేసుకోకుండా అడ్డుకుంటూ, చంపేస్తామని బెదిరింపులకు పాల్పడుతున్నారని వాపోయారు. అలాగే, తన వ్యవసాయ బావి వద్ద ఉన్న మోటార్ వైర్లు, స్టార్టర్ బాక్స్‌ను దొంగిలించడంతో పాటు, జాన్ డియర్ ట్రాక్టర్‌తో అక్రమంగా తన భూమిని దున్నేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. గతంలో కూడా తన పంటకు నష్టం కలిగించారని, ప్రస్తుతం ప్రాణభయంతో జీవిస్తున్నానని ఆవేదన వ్యక్తం చేశారు. తనకు, తన వ్యవసాయ భూమికి పోలీసు రక్షణ కల్పించి, దౌర్జన్యాలకు పాల్పడుతూ బెదిరింపులకు దిగుతున్న వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుని న్యాయం చేయాలని వృద్ధ రైతు శనగల గంగయ్య రామగుండం ఏసీపీని వేడుకున్నారు.




## పాడి రైతులకు సకాలంలో అందని పాల బిల్లు

**హుస్నాబాద్ జులై 18 ప్రజా తీర్పు రవీందర్**

చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామంలోని కరీంనగర్ పాల కేంద్రం వారు పాడి రైతులకు పాల బిల్లులు సకాలంలో చెల్లించకుండా నిర్లక్ష్యంగా డైరీ చైర్మన్, మరియు సూపర్వైజర్ చేస్తున్నారని పలువురు పాడి రైతులు ఆరోపిస్తున్నారు. ప్రతి 15 రోజులకు ఒకసారి రైతులకు పాల బిల్లు చెల్లించాల్సి ఉంటుంది. కానీ వీరి నిర్లక్ష్యంతో 20 రోజుల అయినా కూడా పాల బిల్లు పాడి రైతులకు అందడం లేదని, పాడి పరిశ్రమపై ఆధారపడి జీవిస్తున్న ఎంతోమంది రైతులు సకాలంలో స్వశక్తి మహిళా సంఘాల్లో, మరియు ఈ. ఏం.ఐ లు సకాలంలో చెల్లించకపోగా తీవ్ర ఆర్థిక ఇబ్బంది ఏర్పడుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోజుకు 200 మంది రైతులు సుందరగిరి కరీంనగర్ పాల కేంద్రంలో.... లీటర్ల పాలు పోస్తున్నారు. ఇప్పటికైనా కరీంనగర్ డైరీ చైర్మన్ రాజేశ్వరరావు ప్రత్యేక చొరవ తీసుకొని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న రూట్ సూపర్వైజర్, చైర్మన్ పై చర్యలు చేపట్టి,రైతులకు సకాలంలో డబ్బులు అందేలా చూడాలని రైతులు కోరుతున్నారు.

# గంగాపురి ప్రభుత్వ పాఠశాలలో గోరింటాకు సంబరాలు

- గోరింటాకు మన సంస్కృతికి ప్రతీక
- చిన్నారుల్లో సంప్రదాయాల పట్ల అవగాహన పెరగాలి
- 4వ వార్డు కౌన్సిలర్ ఎరుకల స్రవంతి రమేష్‌బాబు

**మంథని, జూలై-18**



(ప్రజాతీర్పు)మంథని మున్సిపల్ పరిధిలోని గంగాపురి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శనివారం నిర్వహించిన గోరింటాకు(మెహందీ) కార్యక్రమం సాంప్రదాయ వాతావరణంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి 4వ వార్డు కౌన్సిలర్ ఎరుకల స్రవంతి రమేష్‌బాబు ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థినులతో కలిసి గోరింటాకు వేడుకలో పాల్గొని చిన్నారుల్లో ఉత్సాహాన్ని నింపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, చిన్నారుల చిరునవ్వే సమాజానికి నిజమైన సంపద అని, విద్యతో పాటు భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను కూడా పిల్లలకు అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. గోరింటాకు మన సంస్కృతిలో ఆనందం, శుభం, సౌభాగ్యానికి ప్రతీక అని పేర్కొంటూ, ఆషాఢం, శ్రావణం వంటి పర్వదినాల్లో గోరింటాకు ధరించే సంప్రదాయం వెనుక ఉన్న విశిష్టతను విద్యార్థులకు వివరించారు. ఇలాంటి కార్యక్రమాలు పిల్లల్లో సంస్కృతి పట్ల అభిమానం, సృజనాత్మకత, ఆత్మవిశ్వాసం పెంపొందించడంతో పాటు భారతీయ విలువలను కాపాడే భావనను పెంచుతాయని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు విద్యార్థుల్లో విద్యతో పాటు సంస్కారాలు, సంప్రదాయాల పట్ల అవగాహన కల్పించేందుకు చేస్తున్న కృషిని అభినందిస్తూ, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి, విద్యార్థుల సమగ్ర వికాసానికి తనవంతు సహకారం ఎల్లప్పుడూ అందిస్తానని తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొని గోరింటాకు సంబరాలను ఆనందంగా నిర్వహించారు. భారతీయ సంస్కృతిని భావితరాలకు చేరవేసే ఇటువంటి కార్యక్రమాలు ప్రభుత్వ పాఠశాలల్లో నిర్వహించడం అభినందనీయమని పలువురు అభిప్రాయపడ్డారు.



# రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

## న్యాయం చేయాలంటూ గ్రామస్తుల రాస్తారోకో

**కరీంనగర్/రామడుగు, జూలై 18 (ప్రజాతీర్పు ప్రతినిధి)**



రామడుగు మండలం కొరటపల్లి గ్రామానికి చెందిన నెల్లి తిరుపతి (30) కూలీ వృత్తి చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఈ నెల 15వ తేదీ మధ్యాహ్నం భోజనం అనంతరం తిరిగి కూలీ పనికి వెళ్తుండగా కొరటపల్లి, షానగర్ గ్రామాల మధ్యలో ఉన్న కోళ్ల ఫారం వద్ద ఆయన నడుపుతున్న ఫ్యాషన్ ప్లస్ ద్విచక్ర వాహనాన్ని ఎదురుగా వచ్చిన వోల్క్స్‌వ్యాగన్ పోలో కారు (టీఎస్29 డీయూ 0799) ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తిరుపతికి తలకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు వెంటనే అంబులెన్స్‌లో కరీంనగర్‌లోని మెడికవర్ ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ మృతి చెందాడు. బాధిత కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు రామడుగు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కాగా, కారు నడిపిన వ్యక్తి కొరటపల్లి గ్రామ సర్పంచ్ మహేశ్వరి భర్త మేకల ప్రభాకర్ యాదవ్ ప్రమాదం జరిగిన అనంతరం ఆగకుండా వెళ్లిపోయాడని, ప్రమాదం జరిగినప్పటి నుంచి సర్పంచ్ కుటుంబ సభ్యులు తమను పరామర్శించలేదని మృతుడి కుటుంబ సభ్యులు ఆరోపించారు. రాజకీయ అండతో తమపై బెదిరింపులకు కూడా పాల్పడ్డారని బాధిత కుటుంబ సభ్యులు, బంధువులు ఆవేదన వ్యక్తం చేశారు. మృతదేహానికి పోస్టుమార్టం అనంతరం బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ కొరటపల్లి గ్రామంలో మృతుని కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్తులు కలిసి ప్రధాన రహదారిపై బైఠాయించి నిరసన చేపట్టారు. సమాచారం అందుకున్న స్థానిక పోలీసులు అక్కడికి చేరుకుని వారికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చి పరిస్థితిని సద్దుమణిగేలా చేసి నిరసనను విరమింపజేశారు. మృతుడు నిరుపేద కుటుంబానికి చెందినవాడు. ఆయనకు భార్యతో పాటు మూడేళ్ల కుమారుడు ఉన్నాడు. కుటుంబానికి ఆధారమైన వ్యక్తి మృతి చెందడంతో భార్య, కుమారుని భవిష్యత్తుపై ఆందోళన వ్యక్తమవుతోంది. బాధిత కుటుంబానికి ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించి, ప్రమాదానికి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుని న్యాయం చేయాలని కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.



## అభివృద్ధి చేస్తే మంచిదే... బాధితుల గోడు కూడా వినాలి

**హుస్నాబాద్ జులై 18 ప్రజా తీర్పు రవీందర్**

హుస్నాబాద్ ను అభివృద్ధి చేయడం అందరికీ ఆమోదయోగ్యమే, కానీ బాధితుల గోడు కూడా వినాలని రోడ్డు విస్తరణలో ఇల్లు కోల్పోతున్న వారు ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం రోడ్డుకు ఇరువైపులా మార్కింగ్ చేస్తున్న మున్సిపల్ సిబ్బంది, అధికారులను బాధితులు అడ్డుకొని ఆందోళన వ్యక్తం చేశారు. రోడ్డు విస్తరణ చేయడం ద్వారా తమ యొక్క ఇండ్లను కోల్పోవడమే కాకుండా, రోడ్డున పడాల్సిన పరిస్థితి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే 22 ఫీట్ల వెడల్పు ఉన్న రోడ్డును 80 ఫీట్లకు పెంచితే గృహ సముదాయాలు కోల్పోవాల్సి వస్తుందని, అవసరం లేని చోట రోడ్డు వెడల్పు చేయడం పద్ధతి కాదన్నారు. అవసరం అయితే 40 ఫీట్ల వరకు రోడ్డు విస్తరణ చేపడితే ఎవరికి ఎలాంటి నష్టం వాటిల్లదని అన్నారు. తక్కువ వాహనాలు వెళ్లే ఈ రోడ్డులో రోడ్డు విస్తరణ చేపట్టినట్లయితే సుమారు 50 నుండి 60 వరకు ఇండ్లు పూర్తిగా పోయే పరిస్థితి ఉందన్నారు. కాబట్టి పేద ప్రజలకు వ్యతిరేకంగా ప్రభుత్వం చేస్తున్న ఈ పనిని తగ్గించి రోడ్డు వేయాలి అన్నారు. సమాచారం అందుకున్న ప్రతిపక్ష బీఆర్ఎస్ నాయకుడు ఐలేని మల్లికార్జున్ రెడ్డి, బీఎస్పీ నాయకుడు రవీందర్ గౌడ్ తీవ్రంగా ఖండించారు. పేదల గృహ నివాసాలు కోల్పోకుండా వారిని ఇబ్బందులకు గురి చేయవద్దన్నారు. గతంలో మున్సిపల్ అధికారులు మార్కింగ్ చేయడం వల్ల బాధితులు తీవ్రంగా వ్యతిరేకించిన విషయాన్ని గుర్తు చేశారు. మళ్లీ అదే పనిని చేస్తే బాధితులకు న్యాయం ఎవరు చేస్తారని ప్రశ్నించారు? మల్లె చెట్టు నుండి రామవరం కు వెళ్లే వాహనాలు తక్కువగా వెళుతుంటాయని, కొంచెం పెంచి విస్తరణ చేస్తే బాగుంటుందని అభివృద్ధికి ఎవరు అడ్డురారని, అంతేగాని 80 ఫీట్లు వెడల్పు చేస్తే రోడ్డు ప్రక్కన ఉన్న ఇళ్ల బాధితులు రోడ్డున పడాల్సి వస్తుంది అన్నారు. ప్రజలకు ఇబ్బందులు కలిగించే నిర్ణయాలు తీసుకున్నట్లయితే ప్రతిపక్ష పార్టీగా బీఆర్ఎస్, బీఎస్పీ పార్టీలు వారికి అండగా నిలుస్తాయి అన్నారు. మున్సిపల్ కమిషనర్ కూడా అంచనా వేయకుండా పనిచేపిస్తున్నారని, బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నారని, మున్సిపల్ కమిషనర్ కావాలని చేస్తున్నారని ఆరోపించారు. ఇలాంటి ఒంటెద్దు పోకడలు పోవడం మంచిది కాదని చెప్పారు. విస్తరణ జరిగినట్లయితే రోడ్డు పొడవునా సుమారు 200 ఇండ్ల వరకు పోయే పరిస్థితి నెలకొందని, కాబట్టి ప్రజల అభిప్రాయం మేరకే పని చేయాలని, మంత్రి స్వయంగా బాధితుల గోడు వినాలన్నారు.

## క్యూ1లో బ్యాంకింగ్ అదరహో

న్యూఢిల్లీ/ముంబై, జూలై 18: దేశీయ బ్యాంకులు ఆకర్షణీయ లాభాలను ప్రకటిస్తున్నాయి. ఈ ఆర్థిక సంవత్సరం (2026-27) తొలి త్రైమాసికానికి (ఏప్రిల్-జూన్)గాను శనివారం జోరును ప్రదర్శించాయి. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ స్టాండలోన్ నికర లాభం రూ.19,060 కోట్లుగా ఉన్నది. ఏడాది క్రితం ఇదే త్రైమాసికంలో రూ.18,155 కోట్ల నికర లాభాన్ని అందుకున్నది. అయితే మొత్తం ఆదాయం మాత్రం గతంతో పోల్చితే ఈసారి రూ.99,200 కోట్ల నుంచి రూ.92,184 కోట్లకు పడిపోయింది. అయినప్పటికీ వడ్డీ ఆదాయం రూ.77.470 కోట్ల నుంచి రూ.79,363 కోట్లకు పెరిగింది.

# సూర్యాపేట పోలీస్ వారాంతపు కవాతు, పరిశీలించిన జిల్లా ఎస్పి నరసింహా ఐపిఎస్

- పోలీసులు బాధితులకు అండగా ఉండాలి
- శాంతిభద్రతల రక్షణ, ప్రజల భద్రతలో పటిష్టంగా పని చేయాలి
- నేరస్తుల పట్ల కఠినంగా వ్యవహరించాలి: సూర్యాపేట జిల్లా ఎస్పి

**(అనంతుల శ్రీనివాస్ గౌడ్, ప్రజా తీర్పు సూర్యాపేట జిల్లా ప్రతినిధి) జూలై 18**



పోలీస్ సిబ్బందిలో పరస్పర సమన్వయం, సమయపాలన, శారీరక దారుఢ్యం (ఫిట్నెస్) పెంపొందించడం కోసమే ప్రతి శనివారం వారాంతపు పోలీసు పరేడ్ నిర్వహిస్తున్నట్లు ఎస్పీ నరసింహా ఐపీఎస్ గారు తెలిపారు. జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో నిర్వహించిన కవాతు నందు ఆర్మ్‌డ్ రిజర్వ్ పోలీసుల, సూర్యాపేట పట్టణ పీస్ సిబ్బంది, సూర్యాపేట రూరల్ సర్కిల్ పరిధిలో ఉన్న పీస్ ల సిబ్బంది పాల్గొన్నారు. ప్రజల భద్రత, రక్షణలో పటిష్టంగా పని చేయాలి, బాధితులకు అండగా ఉండాలని అన్నారు. నేరాలకు పాల్పడే వారిపట్ల, ప్రజలను ఇబ్బందులకు గురి చేసేవారి పట్ల కఠినంగా వ్యవహరించాలని దిశానిర్దేశం చేశారు. విధి నిర్వహణలో గానీ, వ్యక్తిగతంగా గానీ సిబ్బందికి ఏదైనా సమస్యలు ఉంటే వెంటనే వాటిని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు. పోలీస్ సిబ్బంది, వారి కుటుంబాల సంక్షేమం కోసం జిల్లా పోలీస్ యం త్రాంగం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, వారి సంక్షే మానికి నిరంతరం కృషి చేస్తామని ఎస్పీ గారు ఈ సందర్భంగా భరోసా ఇచ్చారు. ఒత్తిడితో కూడిన విధుల్లో శారీరక, మానసిక ఉల్లాసం కోసం ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా వ్యాయామం, యోగా అలవర్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి, డీఎస్పీలు ప్రసన్న కుమార్, నరసింహ చారి, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు ప్రవీణ్ కుమార్, జానయ్య, నారాయణ రాజు, సిఐ లు వెంకటయ్య, రాజశేఖర్, ఆర్ఎస్ఐలు, ఎస్ఐ లు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎల్‌నినో పరిస్థితులను ఎదుర్కొనేందుకు ముందస్తు కార్యాచరణతో సిద్ధంగా ఉండాలి

- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు
- ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు విస్తృతంగా అవగాహన
- జిల్లాల వారీగా సూపర్ ఎల్‌నినో కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలి
- ఇన్‌చార్జి మంత్రుల సమీక్షలకు శాఖల వారీ సమగ్ర నివేదికలతో హాజరు
- సూపర్ ఎల్‌నినో పరిస్థితులపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన సీఎస్

**(అనంతుల శ్రీనివాస్ గౌడ్, ప్రజా తీర్పు సూర్యాపేట జిల్లా ప్రతినిధి) జూలై 18**




సూపర్ ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశాలు ఉన్న నేపథ్యంలో అధికారులు ముందస్తు కార్యాచరణ ప్రణాళికలతో సిద్ధంగా ఉండాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అధికారులకు సూచించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు శనివారం హైదరాబాద్ నుంచి వివిధ శాఖల ఉన్నతాధికారులతో కలిసి సూపర్ ఎల్‌నినో పరిస్థితులు, వర్షాభావ నివారణకు తీసుకోవాల్సిన చర్యలు, వ్యవసాయ ప్రణాళికలు తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సూర్యాపేట సమీకృత జిల్లా కలెక్టరేట్ (ఐడీఓసీ) నుంచి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు మాట్లాడుతూ, ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉన్నందున అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండి ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రైతులకు పెద్దఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహించి పంటల మార్పిడి విధానాలను ప్రోత్సహించాలని, తక్కువ నీటి అవసరమయ్యే ప్రత్యామ్నాయ పంటల సాగుపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. రైతులకు అవసరమైన విత్తనాలు, సాంకేతిక సూచనలు అందుబాటులో ఉంచి సాగు విస్తీర్ణాన్ని పెంచేందుకు చర్యలు చేపట్టాలని తెలిపారు. జిల్లా ఇన్‌చార్జి మంత్రులు, ప్రత్యేక అధికారులతో నిర్వహించనున్న సమీక్ష సమావేశాలకు అన్ని శాఖల అధికారులు సూపర్ ఎల్‌నినో పరిస్థితులు, వర్షపాతం, వ్యవసాయం, తాగునీరు, శాఖల వారీ కార్యాచరణ ప్రణాళికలపై సమగ్ర నివేదికలతో సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. వర్షపాతం పరిస్థితులు, ప్రత్యామ్నాయ పంటల ప్రణాళిక, తాగునీటి లభ్యత, శాఖల వారీ కార్యాచరణ ప్రణాళికలపై సమగ్ర సమాచారం సిద్ధంగా ఉంచాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉమ్మడి నల్గొండ జిల్లాలో తేదీ.20.7.2026 సోమవారం నిర్వహించు జిల్లా ఇన్చార్జి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఉన్నతాధికారుల సమావేశానికి సంబంధిత అధికారులు వారి శాఖలకు సంబంధించిన పూర్తి సమాచారంతో రావాలని ఆదేశించారు. సమావేశంలో ఉన్నతాధికారులు అడిగే ప్రశ్నలకు పూర్తిస్థాయిలో సమాచారం అందించే విధంగా డాటా సేకరించి పి.పి.టి, ప్రింట్ అవుట్, పెన్ డ్రైవ్, ఫోన్ లలో తగిన పూర్తి సమాచారం అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ బి. హరి సింగ్, జడ్పి సిఇఓ శిరీష, పిడి డిఆర్డిఓ సన్యాసయ్య, డిపిఓ యాదగిరి, డిఎంహెచ్ఓ వెంకటరమణ, డిఎఓ శ్రీధర్ రెడ్డి, సిపిఓ కిషన్, హార్టికల్చర్ అధికారి నాగయ్య, డిఇఓ అశోక్, మిషన్ భగీరథ ఇఇ అరుణాకర్ రెడ్డి, మునిసిపల్ కమీషనర్ లు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేట లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలి

- తెలంగాణ రాష్ట్ర టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మాజి చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి

**(అనంతుల శ్రీనివాస్ గౌడ్, ప్రజా తీర్పు సూర్యాపేట జిల్లా ప్రతినిధి) జూలై 18**



రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో సూర్యాపేటలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయాలని తెలంగాణ రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. శనివారం నాడు సూర్యాపేట పట్టణ అధ్యక్షులుగా నియమించబడిన వెలుగు వెంకన్న మరియు రాష్ట్ర, జిల్లా కార్యవర్గ సభ్యులకు పటేల్ రమేష్ రెడ్డి నివాసంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సూర్యాపేట పట్టణంలో కాంగ్రెస్ పార్టీకి గత మూడు సార్లు జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఓట్లు తక్కువగా వచ్చాయని, మండలాల్లో సాధించిన ఓట్లతో పోలిస్తే సూర్యాపేటలో ఓట్లు తక్కువగా వస్తున్నాయని, కాబట్టి ఈసారి సూర్యాపేట పట్టణంలో కాంగ్రెస్ పార్టీకి అసెంబ్లీ ఎన్నికలలో అత్యధికంగా ఓట్లు పడేవిధంగా పార్టీ నాయకులు కార్యకర్తలు ఇప్పటినుంచే వ్యూహరచన చేయాలని అన్నారు. సీనియర్ నాయకులు, కౌన్సిలర్ వెలుగు వెంకన్నకు పట్టణ అధ్యక్షుడు పదవి రావడం కాంగ్రెస్ పార్టీకి బలాన్ని ఇస్తుందని ఆయన నాయకత్వంలో సూర్యాపేటలో బ్రహ్మాండమైన మెజార్టీ సాధించాలని అన్నారు. పట్టణంలో ప్రతి వార్డులో కూడా కమిటీలు వేయాలని పట్టణ అధ్యక్షులుకు సూచించారు. వెలుగు వెంకన్న వివాదరహితుడని, అంకితభావంతో పనిచేసే నాయకుడని అన్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికలలో సూర్యాపేటలో నాయకులు కలిసిమెలిసి పనిచేయడం వలన కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించిందని, పార్టీ లో వర్గపోరు వల్లనే ఎమ్మెల్యేగా జగదీశ్ రెడ్డి గెలవడం జరిగిందని అంతేతప్ప బిఆర్ఎస్ పార్టీకి బలం లేదని అన్నారు. ఈసారి నాయకులందరూ ఏకమై ఎమ్మెల్యే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలిచే విధంగా గట్టిగా ప్రయత్నం చేయాలని సూర్యాపేటను కాంగ్రెస్ పార్టీ కంచుకోటగా తయారు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు వెలుగు వెంకన్న, రాష్ట్ర కార్యదర్శి ముదిరెడ్డి రమణారెడ్డి, నేరెళ్ళ మధు, బెల్లంకొండ శ్రీరాములు, బంటు చొక్కయ్య లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షఫి వుల్లా, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్, కౌన్సిలర్ లు జ్యోతి కరుణాకర్, బైరబోయిన శ్రీనివాస్, పిల్లల రమేష్ నాయుడు, ఫారూక్, పాలగాని కృష్ణ, నాయకులు నిమ్మల వెంకన్న, దొంతిరెడ్డి సైదిరెడ్డి, వల్దాసు దేవేందర్, ధర్మా నాయక్ , రంగారెడ్డి, గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నిషేధిత ఈ-సిగరెట్ల దందాపై పోలీసుల ఉక్కుపాదం

**( కుమారస్వామి ప్రజాతీర్పు జగిత్యాల రూరల్) జూలై 18**




జగిత్యాల: ప్రభుత్వం నిషేధించిన ఈ-సిగరెట్లను విక్రయి స్తున్న పురానిపేటకు ప్రిన్స్ లేడీస్ ఎంపోరియం చెందిన మహమ్మద్ అబ్దుల్ వహీద్ జమీల్ (55), లిఇస్లాంపూర కు చెందిన మహమ్మద్ ఫహద్ (26)లిలను జగిత్యాల పోలీసులు అరెస్ట్ చేశారు. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, ఐపీఎస్ ఆదేశాలు, డీఎస్పీ పురుషోత్తం రెడ్డి సూచనల మేరకు జిల్లా సీసీఎస్ బృందం, టౌన్ ఎస్ఐ ఎం. సుప్రియ ఆధ్వర్యంలో చింతకుంట చెరువు ప్రాంతంలో నిర్వహించిన ప్రత్యేక దాడిలో నిందితులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ.27,500 విలువైన 11 నిషేధిత ఈ-సిగరెట్ బాక్సులను స్వాధీనం చేసుకున్న పోలీసులు, కేసు నమోదు చేసి నిందితులను కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించినట్లు టౌన్ సీఐ పి. కరుణాకర్ తెలిపారు. ప్రభుత్వం నిషేధించిన ఈ-సిగరెట్ల కొనుగోలు, విక్రయం, నిల్వ లేదా రవాణా చేయడం చట్టరీత్యా నేరమని, ఇలాంటి కార్యకలాపాలకు పాల్పడేవారిపై కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు. ప్రజలు ఎక్కడైనా ఇలాంటి అక్రమ కార్యకలాపాలు గమనిస్తే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్-100కు సమాచారం అందించాలని కోరారు.



# సతుల కుర్చీల్లో పతుల పెత్తనం..

- నవ్వి పోదురుగాక మాకేటి సిగ్గు
- ఎండపల్లి మండల సమావేశంలో ఆసక్తికర సన్నివేశం

**ఎండపల్లి జులై 18 (ప్రజాతీర్పు)**

జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల కేంద్రంలో గ్రామ పంచాయతీల అభివృద్ధి ప్రణాళిక (బిపీడీపీ-జిపిడిపి) తయారీపై మండల స్థాయి శిక్షణా శిబిరాన్ని శనివారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించారు.ఎంపీడీఓ దొండ కృపాకర్ అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన కొందరు సర్పంచులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు. కాగా ఈ సమావేశంలో మహిళా ప్రజాప్రతినిధుల స్థానంలో వారి భర్తలు, కుటుంబ సభ్యులు హాజరై కుర్చీల్లో ఆశీనులవడం విశేషం. ఈ విషయం మండల వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారి జనాలంతా ముక్కున వేలేసుకున్నారు. అయినా సరే చూసి నవ్విపోదురు గాక మాకేటీ సిగ్గు అన్న చందంగా మహిళా కుర్చీలో పురుషులు నిర్మొమాటంగా కూర్చున్నారు. మండలంలో ఉన్న 8 మంది పురుష సర్పంచుల్లో కేవలం 4 మంది మాత్రమే సమావేశానికి హాజరుకాగా, 7 మంది మహిళా సర్పంచుల్లో 5 మంది స్థానాల్లో వారి భర్తలు కూర్చోవడం పలు విమర్శలకు దారితీసింది.భారత రాజ్యాంగం మహిళలకు కల్పించిన రాజకీయ రిజర్వేషన్ల ఉద్దేశాన్ని ఈ తరహా పరిణామాలు దెబ్బతీస్తున్నాయని పలువురు అభిప్రాయపడుతున్నారు. మహిళలు ప్రజాప్రతినిధులుగా ఎన్నికైనప్పటికీ, వారి అధికారాలు, బాధ్యతలను భర్తలు, కుటుంబీకులు నిర్వహించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని సామాజిక వర్గాలు పేర్కొంటున్నాయి. స్థానిక సంస్థల్లో మహిళల నాయకత్వాన్ని ప్రోత్సహించాల్సిన సమయంలో, మహిళా సర్పంచుల స్థానంలో వారి భర్తలు, కుటుంబ సభ్యులు అధికారిక సమావేశాల్లో పాల్గొనడం సరైన పద్ధతి కాదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఈ తతంగమంతా మండల స్థాయి అధికారి ముందే జరిగిన ఆయన మౌనంగా ఉండడం గమనార్హం. సదరు అధికారిపై జిల్లా స్థాయి పై అధికారులు ఏ విధమైన చర్యలు తీసుకుంటారో..? మౌనం వహిస్తారో వేచి చూడాల్సిందే. ఏదేమైనా ఇలాంటి చర్యలు భవిష్యత్తులో జరగకుండా అధికారులు తగు చర్యలు తీసుకుని, జాగ్రత్త వహించాలని మండల ప్రజలంతా కోరుతున్నారు.



# పెద్ది తర్వాత కొత్త సినిమాకు జాన్వీకపూర్ గ్రీన్ సిగ్నల్..!

దేవర సినిమాతో టాలీవుడ్‌కు గ్రాండ్ ఎంట్రీ ఇచ్చింది బాలీవుడ్ భామ జాన్వీకపూర్. ఈ చిత్రం జాన్వీకపూర్ కు ఆశించిన స్థాయిలో బ్రేక్ ఇవ్వలేకపోయింది. రీసెంట్‌గా రాంచరణ్‌తో కలిసి నటించిన పెద్ది బ్లాక్ బస్టర్ హిట్‌గా నిలిచింది. అయితే ఈ మూవీ కూడా జాన్వీకపూర్‌కు అంతగా కలిసి రాలేదు. పెద్దిలో జాన్వీకపూర్‌కు సంబంధించిన కొన్ని సన్నివేశాలపై తీవ్రస్థాయిలో అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. భవిష్యత్‌లో ఇలాంటి పాత్రలు చేయొద్దంటూ పలువురు నెటిజన్లు జాన్వీకపూర్‌కు సూచించారు. అయితే జాన్వీకపూర్ నెక్ట్స్ ఎలాంటి ప్రాజెక్టు చేయబోతుందా..? అని ఆసక్తిగా చర్చించుకుంటున్నఅభిమానులు, మూవీ లవర్స్ కోసం క్రేజీ న్యూస్ నెట్టింట వైరల్ అవుతోంది. ఖ్రుస్రశ్రీఖుత్ ఫేం ఉమేశ్ బిస్ట్ డైరెక్టర్‌తో కొత్త సినిమాకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది జాన్వీకపూర్. బాలాజీ మోషన్ పిక్చర్స్, సిఖ్య ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్లపై ఏక్తాకపూర్, గునీత్ మోంగా ఈ సినిమాను తెరకెక్కించనున్నారు. తాజా సమాచారం ప్రకారం ఈ మూవీ వచ్చే అక్టోబర్-నవంబర్‌లో సెట్స్‌పైకి వెళ్లనుంది.

# మోడ్రన్ దేవకన్యలా దివ్యభారతి





# సామాజిక ఇతివృత్తాలకే పెద్దపీట

- 72వ జాతీయ చలన చిత్ర పురస్కారాల ప్రకటన
- ఉత్తమ చిత్రం 'ఆర్టికల్ 370'
- ఉత్తమ నటులు మమ్ముట్టి, కార్తీక్ ఆర్యన్
- 9 అవార్డులతో తెలుగు సినిమా ప్రభంజనం

72వ జాతీయ చలనచిత్ర పురస్కారాలను శనివారం కేంద్రం ప్రకటించింది. 2024లో విడుదలైన చిత్రాలకు ఈ అవార్డులను ఎంపిక చేశారు. ఆదిత్య సుహాస్ జంబాలే దర్శకత్వంలో రూపొందిన 'ఆర్టికల్' 370' చిత్రం జాతీయ ఉత్తమ చిత్రంగా ఎంపికకాగా, ఈసారి జాతీయ ఉత్తమ నటుడు పురస్కారాన్ని ఇద్దరు నటులకు పంచారు. 'భ్రమయుగం' చిత్రానికి గాను మలయాళ అగ్ర నటుడు మమ్ముట్టి, 'చందూ ఛాంపియన్' చిత్రానికి గాను కార్తీక్‌ఆర్యన్ ఈ అవార్డుకు ఎంపికయ్యారు. ఇక 'ఆర్టికల్ 370' చిత్రంలో అద్భుతమైన నటన కనబరచిన యామి గౌతమ్‌ని జాతీయ ఉత్తమనటి అవార్డు వరించింది. తమిళ చిత్రం 'అమరన్'కి దర్శకత్వం వహించిన రాజ్‌కుమార్ పెరియసామి జాతీయ ఉత్తమ దర్శకునిగా విజయబావుటా ఎగురవేశారు. ఈ ఏడాది 9 అవార్డులతో తెలుగు సినిమా జాతీయ స్థాయిలో సత్తా చాటింది. సామాజిక అంశాలను చర్చించిన సినిమాలు ఈ ఏడాది ఎక్కువ అవార్డులను గెలుపొందాయి.

Edited Printed Published and Owned by SOYINENI MAHESH, **RNI Reg no. APTEL/2001/5268** printed at m/s Ganesh Printers Ramantapur Hyderabad, Published at m/s Bavani Publication Trust Plot No C-1/2c idl Uppal hydrabad-500039 Chieff Editor : S.Mahesh, 94946 59622, office : 8309979541, Admn office: 1-7-334 2nd floor Musherabad Hydrabad -500020